## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:165 | మంగళవారం, జనవరి 6, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## పోలవరం - నల్లమల సాగర్‌పై సుప్రీంలో వాదనలు..



### విచారణ 12కి వాయిదా

దిల్లీ: పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఏపీ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచించింది. సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. “ఏపీ ప్రభుత్వం వరద జలాలే వాడుకుంటామని చెబుతోంది. పేజి 2లో

## మచాడో అధ్యక్ష కలకు అడ్డుపడిన ‘నోబెల్’..

### ట్రంప్ నిర్ణయానికి కారణమిదేనా..?



2లో

## ఓఎన్‌జీసీ పైపులైన్‌లో గ్యాస్ లీక్

- భారీగా ఎగిసిపడ్డ మంటలు
- అప్రమత్తం అయిన అధికారులు




మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడ్డాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. పేజి 2లో

## తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సరికాదు

### ప్రపంచంలో తెలుగుజాతి నంబర్ వన్‌గా ఉండాలి
### ఎన్టీఆర్ వచ్చాకనే ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు రాక



- కాళేశ్వరం కట్టినా
- తాము అడ్డుచెప్పలేదు
- వృథా జలాలనలు ఉపయోగిస్తే మేలు
- కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు నేనే పూర్తి చేశా
- ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు వెల్లడి

తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉన్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభ లో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి...

## ఆ 17 మంది లొంగిపోతే మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ: డీజీపీ



2లో

## గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

**తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం**

అమరావతి, అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. పేజి 2లో



## మన విద్యా విధానం వల్లే తెలుగు భాషకు కష్టాలు: జస్టిస్ ఎన్వీ రమణ



గుంటూరు: మాతృభాష పరిరక్షణ కోసం దీర్ఘకాల పోరాటం చేయాలని, ఈ ఉద్యమంలో పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పిలుపునిచ్చారు. గుంటూరులో జరుగుతోన్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

“తెలుగు భాషతో మనకు సామాజిక బంధం, సాంస్కృతిక అనుబంధం ఉంది. ప్రస్తుతం ఆంగ్లభాష మాట్లాడితేనే గొప్ప అనే పరిస్థితి ఉంది. మన సాహిత్యాన్ని మనమే తక్కువ చేసుకుంటున్నాం. సంస్కృతి, చరిత్ర, నాగరికతను మనమే బలోపేతం చేసుకోవాలి. భాష అంతరిస్తే ఆ జాతి అంతరించినట్లేనని భావించాలి. తెలుగును రక్షించుకోవడం మన మౌలిక బాధ్యత, సాంస్కృతిక అవసరం. మన విద్యా విధానం వల్లే తెలుగు భాషకు కష్టాలు వచ్చాయి. మాతృభాష రాకుంటే మన పద్యం, గేయం, సాహిత్యాన్ని ఆస్వాదించలేం. మన సామెతలు, చతురోక్తులు మరిచిపోకూడదు. పేజి 2లో

## తెలుగువారు అయ్యుండి.. తెలుగు మాట్లాడకపోతే లోపం ఉన్నట్లే: వెంకయ్యనాయుడు



గుంటూరు: రామాయణ కాలంలోనూ తెలుగు భాష ఉందని ఇటీవల కొన్ని ఆధారాలను గుర్తించారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. గుంటూరులో మూడో తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. గొప్పవారంతా తమ మాతృభాషలో చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెంకయ్యనాయుడు తెలిపారు. తెలుగు భాష సజీవంగా ఉంచేందుకు ఎంతో మంది కృషి చేశారని కొనియాడారు.

“నన్నయ్య, తిక్కన్న, వేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి, ఉన్నవ లక్ష్మనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, ఎన్టీ రామారావు, రామోజీరావు.. పేజి 2లో

## కవిత పార్టీ పెట్టడం వల్ల మాకు నష్టమేమీ లేదు: రామచందర్‌రావు



2లో

## “పోలవరం-నల్లమల”ను అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నాం: మంత్రి ఉత్తమ్

2లో

మంగళవారం, జనవరి 6, 2026

## ఉప సర్పంచ్ తొలగించాలని కాచనపల్లి వార్డ్ మెంబర్లు ఎంపీడీవోకి ప్రతిపత్రం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 5**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల ఎంపీడీవో కార్యాలయంలో వారికి వినతిపత్రం అందజేసిన కాచనపల్లి గ్రామపంచాయతీ వార్డు నెంబర్ ఐదుగురుతో 5 –1–2026 నాడును కాచినపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ సమస్యపై తొలగింపు కొరకు వినతి పత్రం జరిగింద అదేవిధంగా కోర్టులో కూడా అప్పీల్ చేశాము ఈ విషయంపై చట్ట పరిధిలో న్యాయస్థానం ముందు ఉంచాము తెలిపారు

## సి.ఎం. కప్ గ్రామస్థాయి ఎంపికల నమోదు, మంచిర్యాల జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 5, 2026:**



సి.ఎం. కప్ తెలంగాణ– 2025 (2వ ఎడిషన్) కొరకు గ్రామస్థాయి ఎంపికల నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని అన్ని విభాగాల క్రీడాకారులు గ్రామస్థాయి ఎంపికల కోసం తప్పనిసరిగా ఆన్ లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. https://satg. telangana. gov.in/cmcup/ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆసక్తి గల క్రీడాకారులు తక్షణమే తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 9963539234 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

## బోరు పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, జనవరి 5, మెదక్ జిల్లా:**



చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో సర్పంచ్ నాగభూషణం ఆధ్వర్యంలో మంచినీటి సమస్య తలెత్తకుండా వేసిన బోర్లను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ స్వప్న పరిశీలించారు. గ్రామంలో వేసిన బోరుబావులకు మోటర్ బిగించాల్సిన అవసరం ఉందని, గ్రామంలో పలు సమస్యలు ఏఈ కి వివరించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ నాగభూషణం తెలిపారు.

## తెలుగు వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన అధికారులు

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 5:**



తెలుగు వార్త దినపత్రిక వార్షిక క్యాలెండర్ ను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. చంద్రయ్య, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని, వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా, నిస్సంకోచంగా, వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ప్రజలందరి ఆదరాభిమానాలతో పత్రికా రంగంలో నూతన ఒరవడితో అనధికాలంలోనే విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో తెలుగు వార్త పత్రిక ఒకటి అని తెలిపారు. తెలుగు వార్త పత్రిక బ్యూరో ఫల్ల. రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ కృష్ణమూర్తి, తెలుగు వార్త దినపత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో పల్ల. రాజశేఖర్, నజీర్, మదినేష్, నరేష్ గౌడ్,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వండి,, అన్ని ఏరియాల జీఎం లకు డైరెక్టర్ ల సూచన,,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్, జనవరి 05, 2026**



సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో బొగ్గు నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, తగిన గ్రేడ్ బొగ్గు సరఫరాకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) శ్రీ కె. వెంకటేశ్వర్లు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుండి ఆయన ఏరియాల జనరల్ మేనేజర్లు మరియు క్వాలిటీ విభాగం అధికారులతో సోమవారం ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు బొగ్గు మార్కెట్ లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఉందని, నాణ్యతా ప్రమాణాలు లేని బొగ్గును వినియోగదారులు స్వీకరించడం లేదని, కనుక బొగ్గు ఉత్పత్తి ప్రదేశం నుంచి మొదలుకొని వినియోగదారులకు పంపించే లోడింగ్ ప్రాంతం వరకు విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. నాణ్యత ప్రమాణాల పాటింపుకు వివిధ ఏరియాల్లో తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) శ్రీ బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (సీపీపీ) శ్రీ ఎ. మనోహర్, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్) శ్రీ టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## కవిత పార్టీ పెట్టడం వల్ల మాకు నష్టమేమీ లేదు: రామచందర్‌రావు

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారుతుందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. ఎవరైనా పార్టీలు పెట్టుకోవచ్చని అన్నారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని చెప్పారు. ఆమె ఆత్మగౌరవం ఎలా దెబ్బతిందో అది వారి కుటుంబ అంశమని, ఆమె పార్టీ పెట్టడం వల్ల మాకు వచ్చే నష్టం ఏమీ లేదని అన్నారు. ప్రజలు భాజపా వైపు చూస్తున్నారని చెప్పారు.వీబీ జీ రామ్‌ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని రామ్‌చందర్‌రావు వ్యతిరేకించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎవరికీ మంచి జరగలేదన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. పారదర్శకత లేని స్కీమ్‌లే కాంగ్రెస్ ఉండాలని కోరుకుంటుందని విమర్శించారు.

## గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

**మొదటి పేజీ తరువాయి**

ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కాగా.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేశ్ కుమార్ ఆదేశించారు.

## మన విద్యా విధానం వల్లే తెలుగు భాషకు కష్టాలు: జస్టిస్ ఎన్వీ రమణ

**మొదటి పేజీ తరువాయి**

అభివృద్ధి చెందిన దేశాలన్నీ వారి భాషలోనే పనులు చేసుకుంటున్నాయి. చైనా, రష్యా, జపాన్, జర్మనీని చూసి అందరూ నేర్చుకోవాలి. ఆంగ్ల భాష వల్లే ఉద్యోగాలు వస్తాయన్న అపోహలు వీడాలి. తెలుగులో చదువుకున్న వారు కూడా ఉన్నతస్థితికి వెళ్లారు. పిల్లలకు మాతృభాషను దూరం చేయొద్దని తల్లిదండ్రులను కోరుతున్నా. ఆంగ్ల భాష వినియోగం పెరిగితే మళ్లీ మనం బానిసలమవుతాం" అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.

## సూరారం ఆటో యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

**ఎల్కతుర్తి జనవరి 05 (జనసముద్రం)**



గ్రామంలో ఆటో కార్మికుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సూరారం ఆటో యూనియన్ నూతన కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా,గౌరవ అధ్యక్షులుగా హింగే భాస్కర్ గారిని,అధ్యక్షులుగా మోటాం చంద్రమౌళిని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అలాగేఉపాధ్యక్షులుగా బుగ్గ తిరుపతిని,కార్యదర్శిగా వేములరమేష్‌ను,కోశాధికారిగా గడ్డం రమేష్‌ను,ప్రచార కార్యదర్శిగా ఇమ్రాన్‌ను నియమించారు.కమిటీ సభ్యులుగా చల్లూరి సదానందం, గాజుల భాస్కర్, చల్లూరి వేణు, సంపత్, అజ్జు, మల్లేశం, అశోక్, సదాశివుడు, సురేష్, మహేందర్, వెంకటేష్ తదితరులు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మోటాం చంద్రమౌళి మాట్లాడుతూ, ఆటోకార్మికులు,ఎదుర్కొంటున్న సమస్యలపై యూనియన్ తరపున పోరాటం చేస్తామని, ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.గౌరవ అధ్యక్షులు హింగే భాస్కర్ గారు మాట్లాడుతూ, యూనియన్‌ను మరింత బలోపేతం చేసి ఆటో కార్మికుల మధ్య ఐక్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కమిటీ సమిష్టిగా పనిచేస్తూ ఆటో కార్మికులకు అండగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో ఆటో కార్మికులు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఐదవ అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, డిసెంబర్ 5:**



మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఐదవ అంగన్వాడీ సెంటర్లో చిన్నారులకు ప్రభుత్వం అందజేసిన యూనిఫాములను సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు చేతుల మీదగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే పౌష్టికాహారంతో పాటు చిన్నారులకు యూనిఫామ్ లు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కల్పన, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓఎన్‌జీసీ పైపులైన్‌లో గ్యాస్ లీక్

**మొదటి పేజీ తరువాయి**

ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్‌జీసీ సిబ్బంది ్ఠ÷ర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

## కాళేశ్వరం కట్టినా తాము అడ్డుచెప్పలేదు

**మొదటి పేజీ తరువాయి**

ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులు ఇచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా

తాను ఏనాడు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా–గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు తాను అడ్డుపడలేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమైక్యత అవసరమని చెప్పుకొచ్చారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలని సూచించారు. గంగా–కావేరి కలవాలని.. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలని.. అదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. గోదావరి–పెన్నా నదుల అనుసంధానం కావాలని అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో.. తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తెలుగువారు అయ్యుండి.. తెలుగు మాట్లాడకపోతే లోపం ఉన్నట్లే: వెంకయ్యనాయుడు

**మొదటి పేజీ తరువాయి**

ఇలా చాలా మంది మహనీయులు తెలుగు భాష ఉన్నతి కోసం శ్రమించారు. తెలుగువారు అయ్యుండి తెలుగు మాట్లాడకపోతే ఏదో లోపం ఉన్నట్లే లెక్క. అమ్మ అంటే అంతరాళం నుంచి వస్తుంది. అదే మమ్మీ అంటే నోటి నుంచి మాత్రమే వస్తుంది. మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృమూర్తిని మరచినవారు పరిపూర్ణ మానవుడు కాదు. ఈతరంలో తెలుగు భాష నేర్చుకోవాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషనే మాట్లాడాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కూడా మాతృభాషలోనే చదువుకున్నారు. మాతృభాషను మరిచిపోతే శ్వాస పోయినట్టే. తెలుగు భాషను కాపాడుకోవాలంటే తెలుగులో మాట్లాడితే చాలు. తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు చేసిన త్యాగాన్ని గుర్తించాలి. ఇతర దేశాల్లో సాంకేతిక విద్య, ఇతర విద్యా కోర్సులు వారి మాతృభాషలోనే ఉంటున్నాయి. మన దేశంలోనూ ప్రధాని మోదీ మాతృభాషలోనే సాంకేతిక కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నారు. స్థానిక ప్రభుత్వాలు కూడా మాతృభాషలోనే ఉత్తర్వులు ఇవ్వాలి. తెలుగు రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా తెలుగు అమలు చేయాలి. న్యాయస్థానాల్లో తెలుగు భాషను అమలు చేస్తే చాలా బాగుంటుంది" అని వెంకయ్య నాయుడు తెలిపారు.

## ఆ 17 మంది లొంగిపోతే మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ: డీజీపీ

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో తెలంగాణ వాళ్లు 17 మంది ఉన్నారని, వారంతా లొంగిపోతే మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. 17 మందిలో కేంద్ర కమిటీలో నలుగురు, రాష్ట్ర కమిటీలో ఐదుగురు, డివిజన్ కమిటీలో ఆరుగురు, అండర్‌గ్రౌండ్‌లో ఒకరితోపాటు మరొకరు ఉన్నారని వెల్లడించారు. వారిలోఐదుగురు మహిళలున్నట్లు తెలిపారు. 17 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2.25 కోట్ల రివార్డు ఉందన్నారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఆపరేషన్ కగార్ గడువులోపే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రం అవుతుందని చెప్పారు.

## పోలవరం - నల్లమల సాగర్‌పై సుప్రీంలో వాదనలు..

**మొదటి పేజీ తరువాయి**

కేటాయింపులకు విరుద్ధంగా నీటి వినియోగం సాధ్యపడదు. ఇందుకు సంబంధించి అనేక విషయాలు ముడిపడి ఉంటాయి. విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. ప్రాజెక్టులు అన్నీ ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. పిటిషన్ దాఖలు తర్వాత కేంద్రం కమిటీని నియమించింది" అని సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు.

**అభ్యంతరం ఎందుకు?**

ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. "భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా ఇల్లు – నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు" అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు.


# వేములవాడను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలి

●అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యే

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 5)

వేములవాడ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పర్యాటక రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు అన్నారు. శాసనసభలో టూరిజం శాఖపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, వేములవాడలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను వివరించారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.150 కోట్ల నిధులు వెచ్చిస్తూ విస్తరణ పనులు ఊపందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ దేవదాయ శాఖ మంత్రి,ఉమ్మడి జిల్లా మంత్రులు సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రతి శుక్ర, శని, ఆదివారాలతో పాటు సోమవారం రోజున కూడా వేములవాడకు 50 వేల నుంచి లక్ష వరకు




భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భక్తులకు మరింత ఆకర్షణగా ఉంటుందన్నారు. అలాగే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సమీపంలోని నాంపల్లి గుట్టకు రోప్‌వే ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందని చెప్పారు. ఆ ప్రాంతం ఎత్తైన ప్రదేశం కావడంతో అక్కడ ఒక ఎయిర్‌క్రాఫ్ట్ మోడల్ ఆకర్షణ కూడా ఏర్పాటు చేయవచ్చని సూచించారు.మిడ్ మానేరు డ్యామ్‌లో కూడా బోటింగ్‌కు విశేష అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్ల వద్ద నిరుపయోగంగా ఉన్న బోటును అక్కడికి తరలించి, అదనపు బోట్లు ఏర్పాటు చేస్తే వేములవాడకు వచ్చే భక్తులకు మరింత పర్యాటక అనుభవం లభిస్తుందన్నారు.వేములవాడలో నిర్మించిన హరిత హోటల్ సరైన ప్రమాణాలతో లేకపోవడంతో భక్తులు ఆశించిన స్థాయిలో వినియోగించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన ప్రమాణాలతో పునర్నిర్మాణం చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 90 శాతం పూర్తయిన హరిత హోటల్ను మిగిలిన పనులు

# రాజకీయంగా యాదవులు ఎదగాలి

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 5)

ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన యాదవులకు ఉమ్మడి ఎల్లారెడ్డిపేట మండలం యాదవ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ వేదికలో ఆదివారం రోజున ఉమ్మడి ఎల్లారెడ్డిపేట మండల యాదవ కురుమ సంఘం అధ్యక్షులు మోతే శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు 34 మందికి ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదవులు అని రంగాల్లో ముందుండాలని ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో జనరల్ సీట్లలో సైతం యాదవులు 34 మంది ఉమ్మడి జిల్లా పూర్వపు ఎల్లారెడ్డిపేట మండలం వీర్నపల్లి మండలంలో గెల్చుకోవడం సంతోషదాయకమని మరికొందరు అతి స్వల్ప





ఓట్ల తేడాతో ఓడిపోవడం బాధాకరమైన జనరల్ సీట్లలో యాదవుల సత్తా చూపించామని రానున్న రోజుల్లో వార్డ్ మెంబర్ మొదలుకొని రాష్ట్రస్థాయి నాయకుల వరకు ఎదిగేలా ఉమ్మడి ఎల్లారెడ్డిపేట మండల నాయకత్వం పనిచేస్తుందని అందుకు యాదవ కురుమ సోదరులంతా సంఘానికి సహకరించాలని కోరుతూ ఉమ్మడి మండల కార్యవర్గం తరఫున ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. సన్మానం పొందిన వారిలో సర్పంచులు రాగట్లపల్లె నెత్తల్ల లక్ష్మయ్య, హరిదాస్ నగర్ చిర్రం నాగరాజు. మద్దిమల్ల ప్యాట్ల రవి యాదవ్ ఉపసర్పంచులు. మందాటి రాము యాదవ్,దుమాల గుర్రం విశాల్, అక్కపల్లి మందాటి బాబు,వీర్నపల్లి జక్కుల నరేష్, మద్దిమల్ల జక్కుల కుమార్,26 మంది వార్డ్ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ గొల్ల కురుమ ఉమ్మడి గౌరవ అధ్యక్షులు మందాటి దేవేందర్ యాదవ్,సలహాదారుడు బొల్లు భూమయ్య,కోశాధికారి వెంజర్ల దేవయ్య, యాదవ సంఘ నాయకులు పోతుల గాంధీ బాబు, మాడుగుల మల్లేశం,పొన్నవేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజ అమ్మిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు

●జన్నారం ఎస్ ఐ గొల్లపెల్లి అనూష

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జనవరి 05

సంక్రాంతి పండగ వస్తున్న సందర్భంగా గాలిపటాలు ఎగరేయాలని అత్యుత్సాహంతో పిల్లలు బలమైన దారాన్ని ఎన్నుకోవడంలో ముందుంటారు అలాంటి వాటిలో చాలా ప్రమాదకరమైది చైనా మాంజ, ప్రభుత్వం నిషేధించబడిన చైనామాంజను నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజను విక్రయించిన వినియోగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని జన్నారం మండల ఎస్ ఐ గొల్లపెల్లి అనూష హెచ్చరించారు. చైనా మాంజా ను ప్రభుత్వం నిషేధం విధించిందని జన్నారం మండలం లో ఈ ప్రమాదకరమైన మాంజా ను ఎవరైనా అమ్మినా, విక్రయించిన దీంతో ఎవరికైనా ప్రమాదం జరిగినా.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగ దృష్టిలో ఉంచుకుని చైనా మాంజా



విక్రయించకుండా మార్కెట్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మార్కెట్లో విక్రయిస్తే డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని జన సముద్రం పత్రిక ప్రకటనలో ప్రజలకు సూచించారు. సంక్రాంతి పండుగ వస్తున్న సందర్భంగా పిల్లలకు సెలవు రోజులు కాబట్టి చైనా మాంజ పై పిల్లలకు తల్లిదండ్రులు పూర్తి అవగాహన కల్పించేలా చూడాలని అన్నారు. ఈ చైనా మాంజ లో తయారుచేసే వాటిలో బలమైన గ్లూ లేదా రసాయన బైండర్ల సహాయంతో పౌడర్ చేసిన గాజు, లోహ ధూళి లేదా సింథటిక్ అబ్రేసివ్ పదార్థాలు పూత పెట్టిన దారం.చైనీస్ మంజా వినియోగం వల్ల ఇటీవలి కాలంలో తీవ్రమైన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇది అత్యంత పదునుగా ఉండి, ప్రజలకు మరియు వన్యప్రాణులకు ఆకాశంలో ఎగిరే పక్షులకు తీవ్ర హాని కలిగిస్తుంది.ఈ చైనీస్ మంజా వినియోగం వల్ల తీవ్ర గాయాలు మరియు ప్రాణ నష్టం సంభవిస్తున్నాయి పక్షుల మరియు వన్యప్రాణులు మరణించడం వంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి.ప్రభుత్వ ఆదేశాల మేరకు చైనీస్ మంజా తయారీ, విక్రయం, రవాణా మరియు వినియోగం పూర్తిగా నిషేధించబడింది. ఈ నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవు.అందువల్ల, ప్రజలందరూ సురక్షితమైన పత్తి దారం (సాదా మంజా) మాత్రమే వినియోగించాలని పర్యావరణాన్ని కాపాడాలని పక్షుల ప్రాణాలను రక్షించాలనితమ కుటుంబ సభ్యుల భద్రతను కాపాడుకోవాలని ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

## గురువారం ఐటీడీఏ ప్రాంగణంలో నిర్వహిస్తున్నఫుడ్ సేఫ్టీసాండ్ మరియు అథార్టిఆఫ్ఇండియా లైసెన్స్ & రిజిస్ట్రేషన్ మేళా

జనసముద్రం న్యూస్ జనవరి 5 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

భద్రాచలం మరియు చుట్టుపక్కల గ్రామాలలో వివిధ రకాల వ్యాపారం చేసుకుంటున్నా వ్యాపారస్తులకు కొత్తగూడెం జిల్లా ఆహార పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 08 తేదీ ఉదయం 10 గంటలకు ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఫుడ్ సేఫ్టీ స్టాండ్ మరియు అథరిటీ ఆఫ్ ఇండియా లైసెన్స్ & రిజిస్ట్రేషన్ మేళాను నిర్వహించడం జరుగుతోందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ రిజిస్ట్రేషన్ మేళా యొక్క ప్రధాన ఉద్దేశ్యం భద్రాచలం పట్టణంలోని అన్ని రకాల ఆహార వ్యాపారులు తప్పనిసరిగా FSSAI లైసెన్స్ /



రిజిస్ట్రేషన్ పొందేలా అవగాహన కల్పించి ఒకే చోట సులభంగా లైసెన్స్ పొందే విధంగా సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ మేళాలో కొత్త FSSAI రిజిస్ట్రేషన్లు, లైసెన్స్ నూతనీకరణ ,లైసెన్స్‌లో మార్పులు అవసరమైన మార్గదర్శకాలు, సలహాలు అందించబడతాయని అన్నారు.

ఈ మేళకు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు, కిరాణా దుకాణాలు, మాంసం & చేపల విక్రయ కేంద్రాలు, పాల & పాల ఉత్పత్తుల విక్రయదారులు, ఫుడ్ స్టాల్స్, వీధి ఆహార విక్రయదారులు, క్యాటరింగ్ యూనిట్లు తదితర ఆహార వ్యాపారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన అన్నారు.

ఫుడ్ సేఫ్టీ స్టాండ్ మరియు అథరిటీ ఆఫ్ ఇండియా లైసెన్స్ లేకుండా ఆహార వ్యాపారం నిర్వహించడం చట్ట విరుద్ధమని, నిబంధనలను పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.అందువల్ల ప్రతి ఆహార వ్యాపారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వ్యాపారులు ఆధార్ కార్డు, పాన్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో మరియు ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న షాప్ ఫోటోలు తీసుకొని రిజిస్ట్రేషన్ మేళాకు హాజరై తమ లైసెన్స్ / రిజిస్ట్రేషన్ పొందాలని ఆయన అన్నారు.

## గోవాలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అందజేసిన భీమారం ఎస్సైకె. శ్వేత,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 5:

భీమారం గ్రామానికి చెందిన కమ్మ గోని సాయి తేజ అనే వ్యక్తి గోవాలో ఫోన్ పోగొట్టుకోవడంతో సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవడంతో మహారాష్ట్రలోని నాగపూర్ లో దానిని పట్టుకొని తిరిగి బాధితుడికి అందజేయడం జరిగిందని భీమారం ఎస్సై కె. శ్వేత అన్నారు, ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని తద్వారా ఫోన్ తిరిగి పొందడానికి వీలవుతుందని అన్నారు



## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో దరఖాస్తులు చేసుకోండి

●టీజీ ఎస్ డబ్ల్యూఆర్ఎస్ ఎల్కతుర్తి ప్రిన్సిపల్ ఏ .హేమలత

ఎల్కతుర్తి జనవరి 05(జనసముద్రం)


ఎల్కతుర్తి మండల పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ,5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ ఏ. హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు 2025 డిసెంబర్ 21 నుండి 2026 జనవరి 21 వరకు పూర్తిగా ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు సంబంధించిన ఈ ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం,




ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు విద్యార్థి సంతకం చేసి వివరాలు సమర్పించాల్సిందిగా పేర్కొన్నారు. ఆన్లైన్ దరఖాస్తుల కోసం సమీపంలోని మీసేవ కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## (తుర్కలపల్లి గుట్టను కాపాడండి: కలెక్టర్‌కు సర్పంచ్, గ్రామస్తుల విన్నపం





కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జనవరి 5

తుర్కలపల్లి గ్రామం కల్వకుర్తి మండల్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ గారిని మా తుర్కలపల్లి గ్రామ పంచాయతీ సభ్యులు అందరూ గ్రామానికి సంబంధించిన గుట్టనూ అక్రమంగా ఇతరులకు కేటాయించినందుకు మా గ్రామం పూర్తిగా పతనం అవుతుంది కాబట్టి దయచేసి మా తుర్కలపల్లి గ్రామంలో ఉన్న గుట్టను ఏట్టి పరిస్థితుల్లో ఇతరులకు ఇవ్వరాదని , మా గ్రామకంఠంలో ఉన్న నా గ్రామ ప్రజలకు చెందే విధంగా ఉండాలని, తుర్కలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మీ వంగూరి లత శేఖర్ రెడ్డి మరియు వార్డ్ సభ్యులు అదేవిధంగా గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వంగూరి లత శేఖర్ రెడ్డి గారు తుర్కలపల్లి గుట్ట విషయంలో ఆమరణ దీక్ష కు కూడా వెనుకడుగు వేయడం లేదు అని, గ్రామ పంచాయతీ ప్రజల తరుపున కలెక్టర్ గారికి వినవించడం జరిగింది.

## ఇంద్రనగర్‌లో మహిళా సమైక్య భవనముకు భూమి పూజ

●భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు

●భూమి పూజ చేసిన సర్పంచ్ అంబాల రాజు

ఎల్కతుర్తి జనవరి 05 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్ గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సోమవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంబాల రాజు ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అంబాల రాజు మాట్లాడుతూ మహిళా సమైక్య భవనం ద్వారా



గ్రామంలోని మహిళలకు అభివృద్ధి అవకాశాలు మరింత మెరుగవుతాయని, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతో ఉప యోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరే లావణ్య రవీందర్ వార్డు సభ్యులు కదారి సుధాకర్ నక్క రాకేష్ కదారి విజేతా గ్రామపంచాయతీ కార్యదర్శి గట్టెట స్వామి కోరే ఐలుమల్లు ఇద్దయ్య కోరే కుమార్ గొరె శ్యామల స్వప్న రాధ కొమురమ్మతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పెట్రోల్ బంక్





వాహన వినియోగదారులకు తీరనున్న ఇక్కట్లు

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 5 జనవరి

జమ్మికుంట నుండి వావిలాలకు వెళ్లే ప్రధాన రహదారిలో ఎట్టకేలకు పెట్రోల్ బంక్ నిర్మాణం పూర్తి కావడంతో వాహన వినియోగదారుల ఇక్కట్లు తీరనున్నాయి. జమ్మికుంట నుండి వావిలాలకు సుమారు 17 కిలోమీటర్ల దూరంలో ఏ ఒక్క పెట్రోల్ బంక్ లేకపోవడంతో టూ వీలర్స్, ఆటోలు, లారీలు, కార్లు, ట్రాక్టర్లు తదితర వాహన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. శాయంపేట, చిన్న కోమటిపల్లి ఆవాస ప్రాంతంలో కొత్తగా నిర్మించిన పెట్రోల్ బంక్ నిర్మాణం పూర్తి కావడానికి సిద్ధంగా ఉంది. దీంతో వాహన వినియోగదారులకు ఎంతో ఉపకరిస్తుందని పలువురు వాహన వినియోగదారులు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. సరైన చోట పెట్రోల్ బంకు నిర్మాణం చేపట్టడంతో అటు గ్రామస్తులు, ప్రజలు, ఉద్యోగులు మాట్లాడుతూ ఒక ప్రత్యేక ప్రకటన లో హర్షం వెలిబుచ్చారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 5, 2026:





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన కోమాకుల పోచమ్మ తనకు లక్షట్టిపేట మండలం ఉత్కూర్ చౌరస్తా శివారులో గల భూమిని కొందరు అక్రమంగా తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తిప్పని అనిత తాను రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట రెవెన్యూ రికార్డులలో జమాబంది చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాయిని లక్ష్మ గ్రామపంచాయతీ రోడ్డు నుండి తన ఇంటికి రాకపోకలు సాగించేందుకు గల త్రోవను ఉద్దేశం పూర్వకంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని వార్డు నెంబర్ 32కు చెందిన బాల కవిత తాను ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుందని, తనకు ఉద్యోగం లేదని, వివరాలను సవరించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని పాత గర్మిళ్ళ ప్రాంతానికి చెందిన అందే లక్ష్మ తనకు భూమి ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్.టి.ఆర్. నగర్ కు చెందిన చింతల లక్ష్మ తన భర్త చనిపోయారని, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ప్రమాదంలో తన కుమారుడు సైతం మృతి చెందినందున, తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైటెక్ సిటీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంచిర్యాల పట్టణంలోని 29వ వార్డు లో విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మత్తులు, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల్లో అందిన దరఖాస్తులను క్షత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందిని వేటాడి వంట చేసుకున్న వ్యక్తులకు 14 రోజులు రిమాండ్

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జనవరి 05




ఖానాపూర్ నియోజకవర్గం లోని కవ్వాల్ డివిజన్ పరిధిలోని తాళ్లపేట రేంజ్ పరిధిలో అడవిపందిని వేటాడి చంపి వండుకొని ఉంటుండగా వారిని అరెస్టు చేసి సోమవారం రోజున కోర్టులో హాజరు పరచగా కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ ను విధించింది వివరాల్లోకి వెళితే

విశ్వసనీయ సమాచారం ఆధారంగా, అడవి పందిని వేటాడటం, వండటం మరియు వినియోగించడంలో పాల్గొన్నారని నమ్మదగిన ఆధారాలు లభించడంతో, తత్రపోషగూడెం గ్రామానికి చెందిన క్రింది వ్యక్తుల నివాసాలపై అటవీ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు: దాడుల సమయంలో, వ్యక్తులు అడవి పందిని అక్రమంగా వేటాడి, వండుకొని, తినడంలో నేరుగా పాల్గొన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఈ సందర్భంగా, తత్రపోషగూడెం గ్రామానికి చెందిన గడ్డం భీమయ్య మరియు తత్ర భీమయ్య నివాసాల నుండి అడవి పంది మాంసాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేరం భారతీయ వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 నిబంధనలకు విరుద్ధమైన తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. పై నిందితులను ఈ రోజు సంబంధిత గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయస్థానం వారికి 14 రోజుల న్యాయ రిమాండ్ విధించి లక్సెట్టిపేట జైలుకు తరలించడం జరిగింది.

ఇలాంటి అక్రమ వన్యప్రాణులను వేటాడడం భుజించడం మరియు వేట మాంసాన్ని విక్రయించడం చర్యలపై అటవీ శాఖ ఎలాంటి సహనం చూపదని, ఇలాంటి నేరాలపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని సుష్మా రావు, హెచ్చరించారు

## ఆయుర్వేద మూలికా వైద్య సర్టిఫికేట్ అందుకున్న దైద వెంకన్న....

**●ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం అధ్వర్యంలో**

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 5



మహాబూబబాద్ జిల్లా లో
హైదారాబాద్ మౌలికా వనం అజీజ్ నగర్ లో నిర్వహించిన ఔషద మొక్కల విజ్ఞాన అవగాహన సదస్సు లో మహబూబాబాద్ పట్టణనానికి చెందిన హరిత మిత్ర అవార్డు గ్రహీత. ప్రకృతి ప్రేమికుడు. ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్న కు ఆయుర్వేద పరంపర మూలికా సర్టిఫికేట్ ను అందజేశారు.

**వెంకన్న మాట్లాడుతూ........**

తెలంగాణ మేడిషనల్ ప్లాంట్స్ బోర్డు.తెలంగాణ రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డు.ఆయుర్వేద పరంపర మూలికా మహా సంఘం.తెలంగాణ చాప్టర్ ఆయుష్ యునాని మెడికల్ అఫీసర్స్ వింగ్. అల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టిషనల్ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలోఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే 700 రకాల ఔషద మొక్కల గురించి తెలుసుకోవడం జరిగిందని అన్నారు.ఇప్పుడు మనం జీవిస్తున్న జీవనానికి అనుగుణంగా మనం మారాల్సిన అవసరం ఉందని తెలియ చేస్తూ రాబోయే భావితరాల కోసం వారికి ఇంగ్లీష్ మెడిసిన్ వాడకుండా ఔషద మొక్కల ప్రత్యేకతను వారికి పూర్తి అవగాహన కల్పించి ఇవ్వి ఉపయోగిస్తే వారి ఆరోగ్యం బాగుంటుందో వారికి చెప్పు వాల్సిన భాధ్యత మన అందరి పైన ఉన్నదని తెలిపారు. రానున్న రోజుల్లో వారి జీవన విధానం చాలా ఆనందకారంగా ఉండడం కోసం నావంతు కృషి చేస్తానని దీని కోసం ఇంక మరెన్నో ఔషద మొక్కల గురించి తెలుసుకొని అందరి ఆరోగ్యాల కోసం ఎక్కడ ఇలాంటి ఔషద మొక్కల సదస్సులకు వెళ్లుతానని అలాగే ఈ కార్యక్రమంలోసంఘం. అధ్యక్ష కార్యదర్శు .సింహచలం లక్ష్మణ స్వామి. ఆచార్య పసుల.డాక్టర్ రాజేంద్ర ప్రసాద్. ఆయుర్వేద వైద్యులు.ప్రోపెసర్ లు.ప్రకృతి ప్రేమికులు. విద్యార్థిని విద్యార్థులు. హాజరయ్యారని అన్నారు.

## కాళోజీ వాకర్స్ అసోసియేషన్ నూతన సంవత్సరము 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**●మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డా. శబరీష్ ఐపీఎస్**

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 5



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్ పి మాట్లాడుతూ.....కాళోజి వాకర్స్ అసోసియేషన్ నిర్వహించే సామాజిక సేవా మరియు ఆరోగ్యపరమైన కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, అసోసియేషన్ సభ్యులను అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మోహన్ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ , గౌరవ సలహాదారు మైస నాగయ్య, అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, వాసవి పెయింట్స్ కిషోర్ కుమార్, మధుసూదన్ రెడ్డి, గోనే శ్యామ్ రావు ,నేతుల వెంకన్న, జిలకర శ్రీహరి,గండి వీరేందర్ గౌడ్, కందగట్ల వెంకన్న , మేకల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య ,

**●మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 5, 2026: మంచిర్యాల





జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని సంక్షమ వసతిగృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా అధికారులు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం వసతి గృహాల సంక్షమ అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ ఉపసంచాలకులు దుర్గాప్రసాద్, మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలో కొనసాగుతున్న సంక్షమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన పూర్తి సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నమోదులు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, వసతి గృహాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు తయారుచేసిన 2026 నూతన సంవత్సరం గ్రీటింగ్ కార్డులను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, అన్ని శాఖల అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ డబ్ల్యూ ఓ ధర్మానంద్ గౌడ్, డి.చందన, కుమారస్వామి, వసతి గృహ సంక్షమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా, డివిజన్ కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలి..

**●పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశం..**

మేడ్చల్ మల్కాజిగిరి:
05 జనవరి (జన సముద్రం న్యూస్):



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పార్టీ జిల్లా, డివిజన్ కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు. రాబోయే జీహెచ్ఎంసీ, మున్సిపల్ ఎన్నికలకంటే ముందే పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, దానికి కమిటీల నిర్మాణమే ప్రధానమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ నిర్మాణం, డివిజన్ స్థాయిలో కమిటీల ఏర్పాటు, పార్టీ కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## స్వర్ణగిరి ఆలయంలో కుటుంబ సమేతంగా దర్శనానికి వచ్చిన ప్రత్యేక పూజలు పాల్గొన్న సమాచార హక్కు చట్టం అయోధ్య రెడ్డి





జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్ర సమాచార చట్టం కమిషనర్లు అయోధ్య రెడ్డి , శ్రీనివాస్ పర్యటించారు..
కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి స్వర్ణగిరి ఆలయంలో ప్రత్యేక పూజలో
కుటుంబ సమేతంగా దర్శనానికి వచ్చిన సమాచార హక్కు చట్టం కమిషనర్లకు స్వాగతం పలికారు స్థానిక ఆర్డీఓ కృష్ణారెడ్డి..పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాన్ని అందజేశారు స్వామి వారి ప్రసాదాన్ని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి నిర్వాహకులు గోపికృష్ణ అందజేశారు..

## సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన ,





**●అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా,**

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 5, 2026: విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు హాజీపూర్, మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు..

మేడ్చల్ మల్కాజిగిరి,
05 జనవరి, జన సముద్రం న్యూస్




గౌతమ్ నగర్ డివిజన్ విభజన నేపథ్యంలో మిర్జాలగూడ డివిజన్‌లో విలీనం అయిన ఎనిమిది కాలనీలను తిరిగి గౌతమ్ నగర్ డివిజన్‌లో చేర్చేందుకు కృషి చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే నివాసంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత, బీఆర్ఎస్ నాయకుడు మేకల రాము యాదవ్ ఆధ్వర్యంలో 8 కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామ అబివృద్ది నా ధ్యేయం

**●సర్పంచ్.జినుకుంట్ల చంద్రశేఖర్**

జన సముద్రం ప్రతినిది పి.శ్రీనివాస్.



గట్టుప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల. చంద్రశేఖర్.కల్వకుర్తికి వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఉండడంవల్ల గతంలో చాలా యాక్సిడెంట్లు జరిగాయి కావున భవిష్యత్తులో ఏలాంటి ప్రమాదాలు జరగోదు అని సోమవారం జెసిబి. తోటి రోడ్డుకు ఇరువైపులా చెట్లను మొత్తం తొలగించడం జరిగింది.అలాగే గ్రామ అభివృద్ది విషయంలో అందరి సహకరం ఉండాలని.నా సంకల్పం మెత్తంగ్రామ అభివృద్ది నా ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో . ఉపసర్పంచి అనిత విజయ్.వార్డ్ మెంబర్లు. అమృత.మల్లయ్యఅబ్రశ్రీ. శెట్టి రాజశేఖర్.కొండమోని రాజశేఖర్. ఎంగి వెంకటమ్మ. రాజు. దుబ్బ మల్లేష్.కోల శ్రీను సీనియర్ నాయకులు లక్ష్మణరావు. ముత్యాలు. గుడ్రాతి జంగయ్య.జంగోజీ శివారెడ్డి.కోల రామస్వామి. తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందజేత

జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, జనవరి 5, మెదక్ జిల్లా:




చిన్న శంకరంపేట మండలం మదూరు గ్రామంలో సోమవారం ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మదుర్ సర్పంచ్ దివ్యా లింగాగౌడ్ చేతులమీదుగా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఎంపీ రఘునందన్ రావు సహకారంతో అందించినట్లు తెలిపారు.

## కస్తూరిబా గాంధీ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ నందు షీ టీం ఉ భరోసా అవగాహన

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 5**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ నందు షీ టీం ఉ భరోసా అవగాహన కార్యక్రమం.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద విద్యార్థినిలతో మాట్లాడుతూ, సోషల్ మీడియా ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అపరిచితుల ఫోన్ కాల్స్‌కు వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని, ఎలాంటి వేధింపులు ఎదురైనప్పటికీ భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు.మహిళలు, బాలికల భద్రతే షీ టీం లక్ష్యమని, ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులు జరుగుతున్నాయని, అలాంటి సందర్భాల్లో



ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.
ఫిర్యాదుల కోసం అత్యవసర నంబర్ 100, షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930లను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే టి. సేఫ్ యాప్ ద్వారా ప్రయాణ భద్రతను పెంచుకోవచ్చని తెలిపారు.



ఈ సందర్భంగా గుడ్ టచ్ ఉ బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, మహిళా ఉ బాలల రక్షణ చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జె. నీలిమ , అధ్యాపక సిబ్బంది, సుమారు 280 మంది విద్యార్థినీలు, షీ టీం సిబ్బంది మరియు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## ఓదెల మండల కేంద్రంలో ఆర్ఓబి నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

**జన సముద్రం న్యూస్ : జనవరి 05 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని రైల్వే గేటు మీద ఆర్ఓబీ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పనులు ఎంత వరకు వచ్చాయనే దానిపై ఎంపీ వంశీకృష్ణ రైల్వే అధికారులతో సమావేశమై స్థల పరిశీలన, ఆర్ఓబీ అలైన్మెంటు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ను ఓదెల ఆర్ఓబీ గురించి అడిగాను. దానికి అశ్విణి వైష్ణవ్ అనుకూలంగా స్పందించారు, రైల్వే తరుపున రీసెర్చ్ కోసం పంపడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అలాగే ఎంపీగా తనను కూడా ఆన్గ్రౌండ్ ఇన్స్పెక్షన్లో కూడా పాల్గొనవచ్చన్నారు. దాంట్లో బాగంగా ఈ రోజు రైల్వే అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అదే విధంగా అధికారులు తయారు చేసిన ఆర్ఓబీ అలైన్మెంటును ఎంపీ పరిశీలించారు.ఆర్ఓబీ నిర్మాణం వల్ల సామన్య ప్రజలకు నష్టం లేకుండా, రీహాబిటేషన్ తక్కువ ఉండేలా అలైన్మెంటు తయారయ్యేలా చూడాలన్నారు. ప్రజల ఇబ్బందులు తీర్చేలా ఆర్ఓబీని తొందరగా పూర్తి చేయలాన్నారు.ఇప్పటికే ఎల్సీ 39 కునారం



ఆర్ఓబీ, ఎల్సీ 49 కుందనపల్లి, ఎల్సీ 48 చీకురాయి ఎస్టిమేషన్ తయారవుతుంది. అలాగే గౌరెడ్డిపేట వద్ద వంద శాతం ఫండింగ్ శాంక్షన్ అయింది.అలాగే ఎల్సీ 46 పెద్దంపేట, ఎల్సీ 52 లు ఎస్టిమేషన్ జరుగుతంది. ఎల్సీ 44 అందుగులపల్లి ఎస్టిమేషన్



అవుతుందని ఎంపీ పేర్కొన్నారు. పరిశీలించిన ఎంపీ రైల్వే అధికారులు ప్రసాద్, సుశాంత్లకు ఆర్ఓబీ నిర్మాణం తొందరగా జరిగేలా చూడాలని సూచించారు.అలాగే ఓదెల రైల్వే స్టేషన్లో ఎంపీ ప్రయాణికులతో మాట్లాడారు వారంతా రైల్వేస్టేషన్లో ఉన్న సమస్యలను ఎంపీ దృష్టికి తెచ్చారు. తాగునీరు, టాయిలెట్స్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు ఎంపీ దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో స్టేషన్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం అయ్యేలా చేస్తానన్నారు.

## మంచిర్యాల సిమెంట్ కంపెనీ కార్మికులకు న్యాయం చేయాలి..

- కార్మికులను కలిసి వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ..
- ఉ కార్మికులకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటాం.. జిల్లా అధ్యక్షలు మహేష్ వర్మ

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మంచిర్యాల జనవరి 04, 2026,**

మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసీసీ) గతంలో మూతపడటంతో వందలాది మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడిన విషయం అందరికీ తెలిసిందే. కంపెనీ యాజమాన్యం కార్మికులను తొలగించినప్పటికీ, వారికి చట్టబద్ధంగా రావాల్సిన సర్వీస్ పరిహారం, బకాయిలు ఇప్పటికీ చెల్లించకపోవడం అత్యంత అన్యాయమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ తీవ్రంగా ఖండించారు.ఇప్పుడు కంపెనీపై ఉన్న బ్యాంకు అప్పుల పేరుతో కార్మికులకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కంపెనీ



ఆస్తులను బ్యాంకులు వేలం వేయడానికి సిద్ధమవడం కార్మికుల హక్కులపై దాడిగా అభివర్ణించారు. కార్మికుల కష్టాన్ని, దోచుకున్నారని , ఆస్తులను ముందుగా కార్మికుల బకాయిలు తీర్చిన తరువాతే ఏ నిర్ణయమైనా తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సర్వీస్ పరిహారం సొమ్మును వెంటనే పూర్తిగా సెటిల్మెంట్ చేయాలని,
కంపెనీలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ప్రతి కార్మిక కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని,
కార్మికుల బకాయిలు చెల్లించకుండా ఆస్తుల వేలం, అమ్మకం ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.
కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు, ఆందోళన కార్యక్రమాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతుతో



కార్మికులకు అండగా నిలిచి పోరాడుతుందని మహేష్ వర్మ స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే పరిష్కారానికి మార్గం చూపుతుందని తెలిపారు.
సంబంధిత అధికారులు చొరవ తీసుకుని, కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరారు. లేదంటే కార్మికులకు అండగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి ఆందోళన కార్యక్రమాలు చెప్పపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, జిల్లా యువజన విభాగం అధ్యక్షలు పాకాల దినకర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షలు దాస్యపు దీపక్, సహాయ కార్యదర్శి పడాల శివతేజ, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్తపు రాజశేఖర్, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి చెల్పూరి మహేష్, నస్పూర్ సోషల్ మీడియా కన్వీనర్ కొలిపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి,,

- జైపూర్ మండల సర్పంచులను సన్మానించిన అధికారులు,,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 5 2026:**

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని జైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, ఎంపీఓ శ్రీపతి బాపూరావు, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ విద్యాసాగర్ అన్నారు, సోమవారం రోజున జైపూర్ మండల ఎంపీడీవో కార్యాలయం వద్ద జైపూర్ మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు, జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,



ముఖ్యంగా నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులు ఏదైనా ఒక కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీసుకోవాలని, ముఖ్యంగా మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వారి వారి గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలని, ఎల్లప్పుడూ సర్పంచులకు అధికారులు అందుబాటులో ఉంటారని, అన్నారు, ఎంపీ ఓ బాపురావు మాట్లాడుతూ మండల



వ్యాప్తంగా ఉన్న సర్పంచులు అభివృద్ధిలో పోటీ పడాలని ఆకాంక్షంచారు, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ విద్యాసాగర్ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు గూడెల్లి శ్రీనివాస్ రెడ్డి, బల్ల వెంకటేష్, కామెర మనోహర్, ఫయాజ్, పులి రాజశేఖర్, అంజన్ గౌడ్, రామగిరి రాము, జాడి లక్ష్మ, వేముల స్రవంతి, వినోద, ఆ గిడి స్రవంతి, సరస్వతి, పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జన్మదిన వేడుకలు....

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా: బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి రాష్ట్ర కుర్మ సంఘం అధ్యక్షులు శ్రీ క్యామా మల్లేష్ గారి జన్మదిన వేడుకలు బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుక్కాపూర్ సర్పంచ్ జనగాం పాండు గారి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ఆఫీస్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేయడం



జరిగింది వారు మాట్లాడుతు కెసిఆర్ నాయకత్వంలో క్యామా మల్లేష్ అన్నగారు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా చురుంగా తిరుగుతూ ప్రజల మధ్యనే ఉంటున్న నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి క్యామా మల్లేశం రాబోయ్ రోజులో మంచి పదవులో ఉండాలని భగవంతుడినీ వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందేల సుధాకర్ బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షలు పుట్ట వీరేష్ యాదవ్ నక్కల చిరంజీవి యాదవ్ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ కశీచనపల్లి నర్సింగ్ రావు ఉపసర్పంచ్ రాసాల లింగ స్వామి యాదవ్ జనగాం మహేష్ పాశం మహేష్ అహ్మద్ యాకుబ్ పొట్ట సైదులు సాయి యాదవ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చాములకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బర్రె జహంగీర్ కాంగ్రెస్ నాయకులు...



- శ్రీ లక్ష్మనరసింహస్వామి స్వామివారి ప్రసాదం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

నూతన2026 సంవత్సరాన్ని పురస్కరించుకుని భువనగిరి పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) చామల కిరణ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శ్రీ యాదగిరి లక్ష్మ నరసింహ స్వామీ ప్రసాదం అందచేసి, ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, 2026వ సంవత్సరం ఎంపీ నాయకత్వంలో జిల్లా అభివృద్ధికి మరింత దోహదపడాలని ఆకాంక్షంచారు. ప్రజల సమస్యల



పరిష్కారంలో ఎంపీ ఎల్లప్పుడూ ముందుంటూ సేవలందిస్తున్నారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షమ పథకాలను జిల్లా ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఎంపీ పాత్ర కీలకమని తెలిపారు.
చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.
ఈకార్యక్రమంలో ఆయన వెంట పెంచికల్ పహాడ్ సర్పంచ్ పన్నాల మల్లికార్జున్ రెడ్డి, చామల యువసేన అధ్యక్షుడు హీరేకార్ శ్రీనివాస్, చామల యువసేన అధ్యక్షలు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, ఎండి కరీం యువజన కాంగ్రెస్ నాయకులు,సుబ్బారు సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జనవరి 5, 2026**

– మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బోనకల్ శాఖ వారి ఆధ్వర్యంలో నాబార్డ్ వారి ప్రోత్సాహంతో ఆర్థిక అక్షరాస్యత సైబర్ నేరాలపై, బ్రాంచ్ మేనేజర్ ఏ శ్రావణ్ కుమార్, గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, కళాజాత బృందం ఆధ్వర్యంలో సోమవారం ముష్టికుంట్ల గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఏ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ. బ్యాంకు ఖాతాల ప్రాముఖ్యత పొదుపు అలవాట్లు, డిజిటల్ లావాదేవీలపై ఏటీఎం వినియోగంపై, ఎస్ ఎస్ జి రుణాలపై వివరాలు,తదితర అంశాలపై కళాజాత బృందం రాజమండ్రి వారిచే ప్రజలకు



అర్థమయ్యే విధంగా క్షణ్ణంగా వివరించారు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్, బ్యాంకు సిబ్బంది ఆర్ బిక్షం, గ్రామ దీపికలు రామాచారి, కృష్ణవేణి, పర్జన బేగం, సి ఎస్ పి మదర్ సాహెబ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్లిష్టతరంగా టెట్ పరీక్ష

- ఉపాధ్యాయ సంఘాలలో భిన్నాభిప్రాయాలు

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 5 జనవరి**

జమ్మికుంట నుండి అనంత దూరంలో గల జంట నగరాలకు (హైదరాబాద్, సికింద్రాబాదు) సెంటర్లో టెట్ పరీక్ష నిమిత్తం ఇన్ సర్వీస్ టీచర్లు తరలి వెళు తున్నారు. టెట్ పరీక్ష ఏమోగానీ ఉపాధ్యాయ సంఘాలలో భిన్నాభిప్రాయాలు వెలువడుతున్నాయి. టెట్ పరీక్ష రాసే ఇన్ సర్వీస్ టీచర్లు ఆందోళనకు గురవుతూ తమ తమ ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ఆన్ డ్యూటీ (ఓడి) సౌకర్యం కల్పించాలని, మరికొన్ని ఉపాధ్యాయ సంఘాలు టెట్ పేపర్- 3 నిర్వహించాలని, మరికొన్ని ఉపాధ్యాయ సంఘాలు ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష పూర్తిగా రద్దు చేయాలని కోరుతున్నారు.దీంతో పరీక్ష కు హాజరు




అయ్యే ఇన్ సర్వీస్ టీచర్లు దైళమాలకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇన్ సర్వీస్ టీచర్లు పేపర్-1 పరీక్ష కు 20,000 మంది, పేపర్- 2 కు 45 వేల మంది టీచర్లు హాజరవుతున్న విషయం విధితమే.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు టెట్ పరీక్ష అర్హత సాధిస్తేనే ఉద్యోగంలో కొనసాగుతారని తీర్పు వెలువడడంతో ఎక్కువ మొత్తంలో ఇన్ సర్వీస్ టీచర్లు ఈ టెట్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు.ఉపాధ్యాయులలో పదవీ విరమణకు దగ్గరగా ఉన్న టీచర్లకు మినాయింపు ఇవ్వడంతో కొంత ఉపశమనం లభించింది.జనవరి 3 నుండి 20 వరకు టెట్ పరీక్షలు కొనసాగనున్నాయి.

## సమాజ శ్రేయస్సులో మీడియా పాత్ర కీలకమైనది పెద్దాపూర్ సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ



**వెల్లండ,జనవరి,06 (జనసముద్రం న్యూస్)**

ప్రజలకు,ప్రభుత్వాలకు వారధిలా పనిచేస్తూ సమాజ శ్రేయస్సులో పత్రికల పాత్ర కీలకమైనదని పెద్దాపూర్ సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ అన్నారు, ప్రాణాలు పణంగా పెట్టి రాత్రింబవళ్లు తేడా లేకుండ అన్యాయం,అవినీతి, చీకటి కోణాలను వెలుగులోకి తెస్తున్న పాత్రికేయుల సేవలో వెలకట్టలేనివనిఆయన అభినందించారు, జనసముద్రం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం జనసముద్రం దినపత్రిక రిపోర్టర్ కేశమోని జంగయ్య, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలుగెత్తుతూ ప్రజల పక్షన నిలుస్తున్న జనసముద్రం దినపత్రిక అన్ని వర్గాల అభిమానం చురగొన్నట్లు ఆయన అభినందించారు,ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్ రాత్లావత్ తిరుపతి, కేశమల్ల అనిల్ కుమార్,హరిలాల్, వెంకటేష్,కొండలు తదితరులు పాల్గొన్నారు



## విదేశాల్లో ద రాజాసాబ్ మేనియా
## విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల అమ్మకాలు

ప్రభాస్ హీరోగా,దర్శకుడు మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'ది రాజాసాబ్' ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సంచలనాలకి సంబంధించిన సంకేతాలు ఇస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ మూవీకి విదేశీ మార్కెట్లలో అడ్వాన్స్ బుకింగ్‌లు బలంగా ప్రారంభమయ్యాయి. ప్రభాస్ క్రేజ్‌కు మరోసారి నిదర్శనంగా, ఉత్తర అమెరికాలో ఇప్పటివరకు 17,500కు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. అలాగే యూకే మార్కెట్‌లో కూడా 17,500కు పైగా ప్రీ-సేల్స్ నమోదు కావడం విశేషం. 2026 జనవరి 8న ప్రారంభమయ్యే ప్రీమియర్ షోలకే ఇంత భారీ స్పందన రావడం, సినిమా ఓవర్సీస్‌లో బలమైన ఓపెనింగ్ రాబోతుందనే సంకేతాలను ఇస్తోంది. దర్శకుడు మారుతి ఈ సినిమాను దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి తెరకెక్కించినట్టు సమాచారం. పూర్తి స్థాయి ఎంటర్‌టైన్‌మెంట్, కామెడీ, ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో పాటు ప్రభాస్‌ను సరికొత్తగా చూపించాలనే లక్ష్యంతో ఈ సినిమా రూపొందించబడింది. 'బాహుబలి', 'సలార్' లాంటి ఇంటెన్స్ పాత్రల తర్వాత ప్రభాస్‌ను లైట్ హార్టెడ్, ఫుల్ ఎంటర్‌టైనర్‌లో చూడాలన్న అభిమానుల ఆశలను 'ది రాజాసాబ్' తీర్చబోతుందనే అంచనాలు ఉన్నాయి.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జి. విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 'ది రాజాసాబ్' సినిమాను తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ప్రభాస్‌కు ఉన్న మార్కెట్‌ను పూర్తిగా వినియోగించుకునేలా మేకర్స్ రిలీజ్ ఎ÷-లాన్ చేస్తున్నారు. మొత్తానికి, అడ్వాన్స్ బుకింగ్‌లతోనే ఓవర్సీస్‌లో హీట్ పెంచుతున్న 'ది రాజాసాబ్'? సంక్రాంతి రేసులో పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రభాస్ అభిమానులు మాత్రం ఈ సినిమాతో మరోసారి బాక్సాఫీస్ షేక్ అవుతుందని గట్టిగా నమ్ముతున్నారు.

## స్విమ్మింగ్ షూట్ కోసం నీళ్లలోనే ఉండిపోయా

రాజాసాబ్ సినిమాపై మాళవికా మోహనన్

సినీ ప్రియులకు పెద్ద పండగ సంక్రాంతి ఈ యేడాది 'ది రాజాసాబ్'తో మొదలుకానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కానుంది. ఇప్పటికే పాటలు, ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేయగా తాజాగా మాళవికా మోహనన్ కొన్ని విషయాలు పంచుకున్నారు. 'నటీనటుల మధ్య సన్నివేశాలు బాగా రావాలంటే కెమిస్ట్రీ ముఖ్యం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు, నాకు మధ్య చాలా సన్నివేశాలు ఉన్నాయి. ఇందులో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర. నా సోలో సీన్ ఒకదాన్ని మూడు రోజులు పెద్ద స్విమ్మింగ్‌పూల్‌లో షూట్ చేశారు. ఆ మూడు రోజులు దాదాపు రోజుకు 10 గంటలు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. నామీద మొసలి దాడి చేస్తున్నట్లు నటించాల్సిన సీన్. ఒకవైపు చలికి చర్మం మొత్తం మొద్దుబారిపోతున్న ఫీలింగ్ కలిగేది. అదే సమయంలో మొసలి దాడి చేస్తున్నట్లు ఎక్స్‌ప్రెషన్స్ పెట్టాలన్నారు. ఆ నీళ్లు కూడా దారుణంగా ఉన్నాయి. అందరూ అందులోకి దిగి షూట్ చేస్తున్నారు. పెయింట్, కెమికల్స్, వాడిపారేసిన వస్తువులు అన్నీ అందులో ఉన్నాయి. ఆ నీటిలోనే 3 రోజులు షూట్ చేశాం. అదొక వింత అనుభవం' అని మాళవికా మోహనన్ అన్నారు. ఇకపోతే హారర్ ఫాంటసీ కామెడీ చిత్రంగా 'రాజాసాబ్' రానుంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదని దర్శకుడు మారుతి తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఆడియన్స్ వింటేజ్ ప్రభాస్‌ను చూస్తారని చెప్పారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కనిపించనున్నారు. సంజయ్‌దత్, బొమన్ ఇరాని, జరీనా వహాబ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.






## మన శంకరవరప్రసాద్ గారు ట్రైలర్ విడుదల

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు మాట్లాడుతూ.. మొదట ఈ ట్రైలర్‌ను రామ్ చరణ్ చూశారని.. చూడగానే అద్భుతంగా ఉందని ప్రశంసించారని చెప్పారు. వెంకటేశ్ అతిథి పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో చిరు సరసన నయనతార అలరించనున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మన శంకరవరప్రసాద్‌గారు'. వెంకటేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆదివారం తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టచ్‌తో పాటు, చిరు అభిమానులు మెచ్చేలా యాక్షన్ హంగులను సినిమాకు జోడించినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోందిన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. భీమ్స్ సిసిరోలియో అందించిన పాటలు ఇప్పటికే అలరిస్తున్నాయి.

## ఎన్టీఆర్ లెవల్‌కు తగ్గట్లుగా
## ప్రశాంత్ నీల్ ప్లాన్

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేస్తున్నాడు అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అందుకే ఈ మూవీకి సంబంధించిన చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. ఈ సినిమాను పూర్తిగా ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కించాలని ప్రశాంత్ నీల్ గట్టిగా నిర్ణయించుకున్నారట. తన అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆయన ఎక్కడా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావడం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న డిటైలింగ్ వరకు కూడా పర్ఫెక్షన్ కావాలనే ఆలోచనతో ప్రతి సీన్‌ను తెరకెక్కిస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ కూడా దీనిని అత్యంత ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా తీసుకుంది. ఇటీవల నిర్మాత రవి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడం కూడా ఈ సినిమాపై క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పే ఉదాహరణగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా కొత్త షెడ్యూల్ మొదలైంది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన పాత్రల మధ్య కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. అంతేకాదు, ఎన్టీఆర్‌తో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా ఈ షెడ్యూల్‌లోనే తెరకెక్కించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ షెడ్యూల్ పూర్తయ్యాక ఎన్టీఆర్ మరోసారి విదేశాలకు వెళ్లనున్నారని తెలుస్తోంది. అక్కడ జరిగే షెడ్యూల్‌తో సినిమా టాకీ పార్ట్ దాదాపుగా పూర్తవుతుందని టాక్. గ్రాండ్ స్కేల్‌లో, భారీ యాక్షన్ ఎపిసోడ్‌లతో ఈ మూవీని ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా అందించేందుకు టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంటర్నేషనల్ లెవల్లో సెట్ అయ్యే కథకు ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారట. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ గత సినిమాల్లో హీరో ఎలివేషన్స్, మాస్ యాక్షన్‌కు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో కేవలం హీరోయిజం మాత్రమే కాకుండా బలమైన ఎమోషన్స్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటనలోని ఎమోషనల్ డెప్త్‌ను కొత్త కోణంలో చూపించాలనే ప్రయత్నంలో ప్రశాంత్ నీల్ ఉన్నారు.



## అట్లీతో ముగింపు దశలో అల్లు మూవీ
## లోకేశ్ కనగరాజ్‌తో మరో మూవీకి బన్నీ ప్లాన్



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీతో చేస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌తో దేశవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తున్నారు. భారీ బ్జడెట్, అంతర్జాతీయ స్థాయి విజువల్స్, హాలీవుడ్ టెక్నాలజీతో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ ఏడాది దసరా కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో మేకర్స్ వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. బన్నీ మాస్ ఇమేజ్‌ను పూర్తిగా కొత్త కోణంలో చూపించబోతున్న ఈ కథ, అట్లీ మార్క్ ఎమోషన్‌తో పాటు గ్రాండ్ యాక్షన్‌ను కలబోస్తుందని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా పూర్తయ్యాక అల్లు అర్జున్ తదుపరి అడుగు ఏమిటన్నదే ఇప్పుడు ఇండస్ట్రీలో ప్రధాన చర్చగా మారింది. తాజా సమాచారం ప్రకారం, యూత్‌కి, మాస్‌కి కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ గ్యాంగ్‌స్టర్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో బన్నీ సినిమా దాదాపు ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అట్లీ మూవీ షూటింగ్ ఆగస్టు నాటికి ముగిస్తే, ఆ వెంటనే లోకేశ్ ప్రాజెక్ట్‌పై బన్నీ ఫోకస్ పెడతారని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించే అవకాశాలున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా, అట్లీ?అల్లు అర్జున్ సినిమా డిజిటల్ హక్కులపై కూడా భారీ చర్చ నడుస్తోంది. ఈ చిత్ర ఓటీటీ రైట్స్ కోసం ప్రముఖ డిజిటల్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ భారీ ఆఫర్ పెట్టినట్లు సమాచారం. ఈ డీల్ విలువ వందల కోట్లలో ఉండొచ్చన్న ప్రచారం ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రిలీజ్‌కు ముందే ఇలాంటి రేంజ్ బిజినెస్ జరగడం బన్నీ మార్కెట్ స్టామినాకు నిదర్శనంగా చెప్పుకుంటున్నారు.మరోవైపు, తన తాజా చిత్రం 'కూలీ'పై వచ్చిన విమర్శలపై దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇటీవల స్పందించారు. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకున్నానని, ఎక్కడ తడబడ్డామో విశ్లేషించుకున్నానని తెలిపారు. తదుపరి సినిమాల్లో మరింత బలమైన కంటెంట్‌తో ముందుకు వస్తానని స్పష్టం చేశారు. దీంతో అల్లు అర్జున్‌తో ఆయన చేయబోయే సినిమా మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందన్న అంచనాలు మరింత పెరిగాయి. మొత్తానికి అట్లీతో ఒక గ్రాండ్ సైన్స్ ఫిక్షన్ విజన్, లోకేశ్ కనగరాజ్‌తో ఒక రఫ్ అండ్ రియల్ ప్రాజెక్ట్ ఈ రెండు కాంబినేషన్లతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో మరోసారి సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి

## జన నాయగన్...భగవంత్ కేసరికి కాపీయా?

విజయ్కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'జన నాయగన్' తెలుగులో జన నాయకుడు సంక్రాంతి కానుకగా జనవరి 9న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పుడు దీని విడుదలకు ముందు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్ వన్‌లోకి వచ్చింది. 'జన నాయగన్' బాలకృష్ణ 'భగవంత్ కేసరి'కి రీమేక్ అంటూ ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఈ రెండు సినిమాల దర్శకులు స్పందించినప్పటికీ వీటికి చెక్ పడలేదు. మరికొన్ని రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పుడు అందరూ 'భగవంత్ కేసరి'ని చూసేస్తున్నారు. దీంతో అమెజాన్ ప్రైమ్‌లో ఉన్న ఆ చిత్రం రెండేళ్ల తర్వాత ఓటీటీలో ట్రెండింగ్‌లో




టాప్1లోకి వచ్చేసింది. ఈ రీమేక్ వార్త ప్రచారం జరుగుతుండడంతో దర్శకుడు హెచ్.వినోద్ ఇటీవల స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు' అని అన్నారు. అలాగే 'భగవంత్ కేసరి' తెరకెక్కించిన అనిల్ రావిపూడి కూడా ఈ ప్రచారంపై మాట్లాడారు. 'విజయ్‌ను నేను రెండు, మూడుసార్లు కలిశాను. మేము చాలా విషయాలు మాట్లాడుకున్నాం. 'జన నాయకుడు' కథ ఏంటనేది ఆ సినిమా విడుదలైన తర్వాతే మీకు అర్థమవుతుంది' అని చెప్పారు. ఇక విజయ్ చివరి సినిమా కావడంతో దీనిపై అందరిలో ఆసక్తి నెలకొంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా సిద్ధమవుతోన్న ఈ మూవీలో విజయ్ సరసన పూజాహెగ్డే కథానాయికగా కనిపించనున్నారు.

# మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 5;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా మంగళవారం పర్యటనలో భాగంగా..షెడ్యూల్ -1: ఉదయం 10 గంటలకు రెంటచింతల మండల కేంద్రంలో మినీ గోకుల షెడ్లను ప్రారంభిస్తారు. షెడ్యూల్ - 2 : ఉదయం 10:30 నిమిషాలకు పశర్లపాడు గ్రామంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారు. షెడ్యూల్ - 3 : ఉదయం 11 గంటలకు పాలువాయి గ్రామంలో మినీ గోకుల షెడ్లను ప్రారంభిస్తారు. షెడ్యూల్ - 4 : ఉదయం 11:30 నిమిషాలకు పాలువాయిగేటు లో మినీ గోకుల షెడ్లను ప్రారంభిస్తారు.షెడ్యూల్-5: మధ్యాహ్నం 12 గంటలకు మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో మినీ గోకులాల షెడ్లను ప్రారంభించి, రైతులకు నూతన పాసు పుస్తకాలను అందజేస్తారని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

# ఏపీ బీసీ శాఖామంత్రి సవితమ్మ ని కలిసిన వడ్డెర కులస్తులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 5;**

ఈనెల 11న జరిగే వడ్డే ఓబన్న జయంతికి సంబంధించిన విషయాలను మంగళగిరి లోని సవితమ్మ ఆఫీసులో చర్చించటం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తురకా వీరస్వామి మరియు పలువురు వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా.. రౌడీషీటర్స్ కు రూరల్ సిఐ హెచ్చరికలు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 4;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని రౌడీషీటర్ లకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో రూరల్ సిఐ నఫీజ్ భాషా ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రౌడీషీటర్ ల ప్రవర్తన పై ఆరా తీశారు.
సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని,నేర చరిత్ర ఉన్న వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకోని యెడల జైలు శిక్ష తప్పదని సిఐ వారికి మరోసారి గుర్తు చేశారు.ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్ఐ యం.సత్యన్నారాయణ, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బండారు గూడెంలో ఘనంగా పుస్తకాలు, పాసు పుస్తకాల పంపిణీ



**బండారుగూడెం, జనవరి 5: జనసముద్రం ప్రతినిధి సురేష్ :**

కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం బండారు గూడెం గ్రామంలో గ్రామ అభివృద్ధి మరియు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బండారు గూడెం గ్రామంలో పుస్తకాలు మరియు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.గ్రామ పార్టీ అధ్యక్షులు కొండేటి నాగరాజుగ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బేతాళ మాణిక్యాల రావు గ్రామ రెవెన్యూ అధికారి (వి.ఆర్.ఓ.)గ్రామ కార్యదర్శి క. శ్రీనివాసరావుకార్యక్రమంలో భాగంగా అర్హులైన రైతులకు భూమి హక్కు పత్రాలను (పాసు పుస్తకాలు) అందజేశారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండేటి నాగరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామ కార్యదర్శి క. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, రైతులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మధుబాబు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మంగమ్మ

**జనసముద్రం న్యూస్, మాచర్ల, జనవరి 5 ;**

పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ (పూడా ఛైర్మన్) చిరుమామిళ్ల మధుబాబు కి పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని పదో వార్డు టిడిపి మహిళా నాయకురాలు వేముల మంగమ్మ నూతన సంవత్సర (2026) శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముస్తాబాద జామియా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో మక్కా యాత్రికుని కి సన్మానం.



**గన్నవరం నియోజవర్గం జన సముద్రం ప్రతినిధి సురేష్:**

ముస్తాబాద్ గ్రామం నుండి మొహమ్మద్ షఫీ ఉల్లా , భార్య ఖమరున్నిసామరియు కుమార్తె అఫ్రీన్ లు మక్కా ( ఉమ్రా ) యాత్రకు బయలుదేరి వెళుతున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ జామియా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు తెల్లవారుజామున ఫజర్ నమాజ్ అనంతరం షఫీ ఉల్లాను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మస్జిద్ ఇమామ్ హాఫీజ్ హసీన్ ఇక్బాల్ మాట్లాడుతూ షఫీ ఉల్లా మక్కాయాత్ర విజయవంతం కావాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అల్లాను ప్రార్థించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కసారైనా మక్కాను దర్శించాలని, అటువంటి భాగ్యాన్ని ప్రతి ఒక్కరికి ప్రసాదించాలని అల్లాహ్ ను ప్రార్థించారు. జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ హుస్సేన్ కార్యదర్శి షేక్ కరిముల్లా ఉపాధ్యక్షులు షేక్ ఉమర్ అలీ, మహమ్మద్ అలీ, షేకి ఈసా రూహుల్ల , నవభారత్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఇమామ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గం జి కొండూరు మండలం కోడూరు గ్రామంలో సోషల్ మీడియా గ్రామ కన్వీనర్ ఎన్నిక



**(జన సముద్రం న్యూస్) ప్రతినిధి: మైలవరం,జనవరి5:**

పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి మైలవరం ఇంచార్జ్ మాజీ మంత్రి వర్యులు శ్రీ జోగి రమేష్ ఆధ్వర్యంలోలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులుగా కొణతం శివ నాగరాజు ను గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో గుడిపూడి వెంకటేశ్వరరావు గ్రామ పార్టీ పెద్దలు మైలవరం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ నవీన్ లాము జి.కొండూరు సోషల్ మీడియా అధ్యక్షుడు బుడిపూడి వెంకట్ . కో కన్వీనర్ మంద పవన్ కుమార్ అందరి అధ్యక్షతనత సోషల్ మీడియా కమిటీ ఎన్నుకోవడం జరిగింది

# వాగులో బైక్ తో సహా మృతదేహం లభ్యం

- **మృతుడు పెదగార్లపాడు గ్రామానికి చెందిన నాగరాజు గా గుర్తింపు, ప్రస్తుతం దుర్గి లో నివాసం**
- **సంఘటన దాదాపు మూడు రోజులు క్రితం జరిగినట్లుగా తెలుస్తుంది**

**జనసముద్రంన్యూస్, దుర్గి, జనవరి 5:**

పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని అడిగొప్పల గ్రామ శివారులో గల పెద్ద కాలువ మలుపు వద్ద వాగులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది, గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వచ్చి శవాన్ని వెలికి తీస్తున్నారు బైక్ తో సహా వాగులో మునిగిపోయి ఉండడంతో ఎవరు గమనించలేదు అన్నట్లుగా తెలుస్తుంది, మృతుడు దాచేపల్లి మండల శివారులోని పెదగార్లపాడు గ్రామానికి చెందిన నాగరాజుగా తెలుస్తుంది, నాగరాజు ప్రస్తుతం దుర్గి కందిపప్పు మిల్లు లో పనిచేస్తూ దుర్గి లోనే నివాసం ఉంటున్నాడు జనవరి ఒకటో తారీకు సాయంత్రం తల్లిదండ్రుల వద్దకు వెళ్తాను అంటూ దుర్గి నుంచి బయలుదేరిన క్రమంలో అడిగోప్పల గ్రామ శివారులో ఉన్న మలుపును గమనించక ప్రమాదవశాత్తు కల్వర్టు కింద వాగులో పడిపోయి మృతి చెందినట్లుగా తెలుస్తుంది బైక్ తో సహా నీటిలో మునిగిపోవడంతో ఎవరు గమనించని వైనం, ఈరోజు ఉదయం అటుగా వెళుతున్న వాహనదారులు వాగులో తేలుతున్న శవాన్ని చూసి పోలీసులు సమాచారం అందించడంతో ఈ సంఘటన



వెలుగులోకి వచ్చింది, మృతుడు అధిక వేగం వల్లనే మలుపు తిప్పలేక ఎదురుగా ఉన్న వాగులోకి వెళ్లినట్లుగా భావిస్తున్నారు.? దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దుర్గి పోలీసులు తెలిపారు. దీనిపై ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

# జనవరి 12న మాచర్ల లో జరుగనున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 5 ;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని (ఈ నెల) జనవరి 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో 23వ తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలు "మనమూ పాడుదాం" అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి తెలిపారు.
ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.8000 వేలు,రెండవ బహుమతి రూ. 5000 వేలు,మూడవ బహుమతి రూ. 3000



డాక్టర్ గుర్రం రాజశేఖరరెడ్డి



డాక్టర్ కమలాసనరావు

వేలు ఇవికాక మరో పదిమందికి రూ. 500 చొప్పున ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.
ఈ పోటీలలో పాల్గొనదలచిన గాయనీ గాయకులు 12వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు జరిగే పరిశీలనలో ఎంపిక అయిన వారు మాత్రమే అదే రోజు సాయంత్రం జరిగే పోటీలకు అర్హులన్నారు. ఈ కార్యక్రమం లయన్స్ జిల్లా సాంస్కృతిక శాఖాధ్యక్షులు డాక్టర్ ముటుకుల కమలాసన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గాయనీ గాయకులకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని, వయోభేదం లేదని,ప్రతి పాటకు సంగీత సహకారం ఉంటుందని, ఉచిత భోజన సదుపాయం కలదని అన్నారు. పూర్తి వివరాలకు డాక్టర్ ముటుకుల కమలాసన్ రావు, సెల్ నెంబర్.. 9441065681ను సంప్రదించవచ్చన్నారు.

# 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి 9.35 కోట్ల రూపాయలు మంజూరు.-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

**(జన సముద్రం న్యూస్,) ప్రతినిధి: మైలవరం డిసెంబర్ 5:**

మైలవరం నియోజకవర్గంలో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి 9.35 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. మైలవరం మండలంలోని వెల్వడం గ్రామంలో 15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షలతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు.
**ఈసందర్భంగాఎమ్మెల్యేవసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గ్రామాల్లోనే ఆరోగ్య మందిరముల నిర్మాణంతో ప్రజల సమగ్ర ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వీటిద్వారా ఉచిత మందులు, రోగనిర్ధారణ సేవలు, మాతా శిశు సంరక్షణ, మానసిక ఆరోగ్యం వంటి సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు వారి ఇంటి దగ్గర నాణ్యమైన సంరక్షణను అందుబాటు లోకి తేవడమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. హెల్త్



సెంటర్ నిర్మాణం నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.
ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారి నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కారు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. పేదల జీవన ప్రమాణాల పెంపునకు కూడా సంక్షేమ పథకాల అమలు దోహదం చేస్తుందన్నారు.
మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తెలుగుదేశం పార్టీ నాయకులు కోమటి సుధాకరరావు స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



**జనసముద్రం జనవరి 5 ప్రతినిధి**

# మార్కాపురం జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తూట్లు జీడీడీపీ లో వెనుకబడే ప్రమాదం --డా. షేక్ మహబూబ్ వలి

వెంకటేశ్వర్లుఎన్నికల సమయంలో 5 నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక నాలుగు నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు చేసి పశ్చిమ ప్రకాశం ప్రజలకు అన్యాయం చేసిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి విమర్శించారు.నల్లమల అటవీ ప్రాంతంతో పరిమితమైన ఈ జిల్లాకు పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, రవాణా వసతులు లేకపోవడంతో 28 జిల్లాల్లో జీడీడీపీ లో వెనుకబడే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందన్నారు.మార్కాపురానికి సమీపంలో ఉన్న దొనకొండ లో 54 వేల ఎకరాల ప్రభుత్వ భూములు, బ్రిటిష్ కాలం నాటి ఎయిర్ స్ట్రిప్ ఉన్నా, ఆ ప్రాంతాన్ని జిల్లాలో చేర్చకపోవడం వల్ల జిల్లాకు వచ్చేఆదాయఅవకాశాలుకోల్పోయినట్టయ్యిందన్నారు .ప్రజలకు వైద్య సేవల కోసం ఆశగా ఉన్న మార్కాపురం మెడికల్ కాలేజీని పీపీపీ విధానంలో ప్రైవేటు చేతులకు అప్పగించడం బాధాకరమని, అలాగేశ్రీశైలంపుణ్యక్షేత్రాన్ని జిల్లాలో కలపకపోవడం చారిత్రక తప్పిదమని, తలలేని మొండంలా మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి అభివృద్ధి అవకాశాలు దూరం చేశారు అని,ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయకపోతే ప్రజల ఆగ్రహాన్ని తప్పించుకోలేరు" అని అన్నారు.
డా. షేక్ మహబూబ్ వలి

# విద్యుత్ ఛార్జీల పేరుతో గత వైసిపి ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి05:**

చింతలపూడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం,,, ప్రజలందరికీ విద్యుత్ ఛార్జీల భారాలను తగ్గించే నిర్ణయాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోందన్నారు.దానిలో భాగంగా గతంలో డిస్కంలకు చెల్లించాల్సిన ట్రూఅప్ ఛార్జీల భారాలను ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకుందన్నారు. 2014-19 మధ్యకాలంలో విద్యుత్‌రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిమిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దారన్నారు.
అనంతరం అధికారంలోకి వచ్చిన అప్పటి వైసిపి ప్రభుత్వం 2019 -24 మధ్యకాలంలో అధిక రేట్లతో విద్యుత్‌ను కొనుగోలు చేసి, నియంత్రణ లేకుండా విద్యుత్‌ను వినియోగించి సర్వం నాశనం చేసిందన్నారు.దాదాపుగా 9సార్లు విద్యుత్ బిల్లులను పెంచిన వైసిపి ప్రభుత్వం,,, అడ్డూఅదుపు లేకుండా ప్రజల్ని పీడించిందన్నారు.
2024లో తిరిగి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం,,, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తున్నామన్నారు.ఇదేక్రమంలో డిస్కంలకు



చెల్లించాల్సిన సుమారు 4,498 కోట్ల రూపాయల ట్రూఅప్ ఛార్జీల మొత్తాన్ని ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వమే భరించాలా నిర్ణయం తీసుకున్నారాని అన్నారు. ఈ నిర్ణయంతో ప్రజలకు భారీ ఉపశమనం లభించిందన్నారు. అలాగే యూనిట్ ఛార్జీల తగ్గింపునకు కూడా నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఒకపక్క విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని, ఛార్జీల భారాలను తగ్గించే దిశగా కూటమి ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని అన్నారు.కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచదని, తగ్గిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమశీలో టీడీపీ టౌన్ అధ్యక్షులు తాటి అప్పారావు, జనసేన మండల అధ్యక్షులు చిదరాల మధుబాబు,టీడీపీ మండలం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ క్లినిక్ ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

## - ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 5:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒంటిమిట్ట జెడ్పిటిసి ముద్దుకృష్ణ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ అంజనా గౌరి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు గ్రీవెన్స్ సెల్ కు ఇక్కడే ప్రతి సోమవారంప్రజల సమస్యలను పరిష్కరిస్తారు అన్నారు. డిప్యూటీ తాసిల్దార్ అంజనా గౌరి మాట్లాడుతూ అడంగల్ వన్ బి పాస్ పుస్తకాలు డీకేటి భూములు సమస్యలను వంటి సమస్యలు రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు బొబ్బిలి రాయుడు పశు సంరక్షణ అధికారి నాగస్వరం సిరికల్చర్ అధికారి రాధ ఆర్ఐ భాస్కర్ రెడ్డి వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.

# విటంరాజుపల్లి లో జరిగిన నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వినుకొండ, జనవరి 5 ;**
పల్నాడు జిల్లా వినుకొండ మండలం విటంరాజుపల్లి లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గస్థులు నందమూరి తారక రామారావు విగ్రహవిష్కరణ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం విప్ జీ.వి. ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వర్ రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జీవి ఆంజినేయులు కొమెర దుర్గారావు ని శాలువాతో సత్కరించారు.

# మైలవరం మండలం వెల్వడం గ్రామంలో మొండితోక బాబురావు కు, నివాళిలు అర్పించిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి ధర్మ రాజు



**జనసముద్ర న్యూస్ ప్రతినిధి (మైలవరం) జనవరి 5:**
వెల్వడం గ్రామం హరిజనవాడ లో మొండితోక బాబు రావు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వెల్వడం వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి ధర్మ రాజు మొండితోక బాబు రావు కి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం తన సొంత నిధులు 5000/ రూపాయలు మరియు బియ్యం టిక్కి అందచేశారులిఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రత్నబాబు , వార్డ్ నంబర్ అబ్రహం, దొండపాటి యిర్మియ్య, నాగార్జున, యలమర్తి సత్యం, ఎర్ర సత్యం, రంగారావు, మోషే, బాబు రావు, కోటేష్,చంటి, పచ్చిగాళ్ల సూర్య, కాటూరి అర్జున్,సంధిపాము శేషగిరి, వేణు, నాని,నరసింహారావు, దయాకర్, రామకృష్ణ, రాజా, స్వామి, లాజర్, వెంకటేశ్వర రావు, మొండితోక భాస్కర్,నివాళులు అర్పించారు

# క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంపీడీవో ఖాసిం పీర

## పదవి కాదు సేవే లక్ష్యం& ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం



**అర్ధవీడు జనవరి 5 (జన సముద్రం న్యూస్ )జనసముద్రం న్యూస్ :**
ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను అర్ధవీడుమండలఎంపీడీవోఖాసిం పీర్ ఘనంగా ఆవిష్కరించారు. మండలానికి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే అభివృద్ధే అజెండాగా పని చేస్తూ అర్ధవీడుకు నూతన రూపు కల్పిస్తున్నారని ప్రజలు కొనియాడుతున్నారు.తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచి ప్రజల సమస్యలు ఫైళ్లలోనే కాదు క్షేత్రస్థాయిలోనే పరిష్కార మవుతున్నాయనే నమ్మకాన్ని ఎంపీడీవో కల్పిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. సమస్య తెలిసిన క్షణమే చర్యలు చేపడుతూ పాలనలో పారదర్శకతకు మారు పేరుగా నిలుస్తున్నారని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.అధికారుల సమన్వయం, ప్రజల భాగస్వామ్యంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఎంపీడీవో ఖాసిం పీర ముందుకు సాగుతున్నారని ఈ సందర్భంగా వక్తలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జన సముద్రం న్యూస్ జిల్లా రిపోర్టర్ షేక్ రియాజ్,తదితరులు పాల్గొన్నారు.

# మీ భూమి మీ హక్కు పాస్ పుస్తకాల పంపిణీ

## ముఖ్యఅతిథిగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 06.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 11:00 గంటలకు మాచర్ల మండలం అమ్మా ని జమ్మలమడక గ్రామంలో గల సచివాలయం వద్ద లిమీ భూమి మీ హక్కు లి ప్రభుత్వ రాజముద్ర తో పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణీ కార్యక్రమం జరుగును అని మాచర్ల ఎమ్మార్వో తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరవుతున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. సదరు కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు, గ్రామ పెద్దలు, అందరూ పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదుగా 750 పట్టాదారు పాసు పుస్తకములు పంపిణీ చేయబడతాయని తెలిపారు.

# తరణం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన:ఎస్ .ఐ .జి శోభ లక్కిరెడ్డిపల్లి,



**జనసముద్రం న్యూస్ జనవరి 05 :**
మండలంలోని పోలీస్ స్టేషన్ నందున తరణం తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఎస్ ఐ జి శోభ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ జి శోభ మాట్లాడుతూ నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల కోసం పోరాడుతున్న తరణం తెలుగు దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ప్రజా సమస్యలు తీర్చడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.
అనంతరం తరణం తెలుగు దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి అన్నమయ్య జిల్లా నియోజకవర్గ పాఠకులకు ,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కావలి ఆంజనేయులు , వెంకటేష్ గురు స్వామి, వేణు, సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'వీబీ- జీ రామ్ జీ'తో ఉపాధికి మరింత గ్యారంటీ

- **ఉపాధి హామీ కూలీలకు 125 రోజుల పనిదినాలు...**
- **పథకం అమల్లో జవాబుదారీతనం, పారదర్శకత...**
- **ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ కట్టా. నాగేశ్వరరావు**



**జనసముద్రంన్యూస్, కారంపూడి టౌన్, జనవరి 05 ;**
'వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' ('వీబీ- జీ రామ్ జీ') తో ఉపాధికి మరింత గ్యారంటీ లభిస్తుందని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి ఏపీవో కట్టా నాగేశ్వరరావు పేర్కొన్నారు. కారంపూడి పట్టణంలోని గ్రామ సచివాలయం 1 లో 'వీబీ- జీ రామ్ జీ' పథకం పై సోమవారం గ్రామసభను నిర్వహించారు.
**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ..**
వికసిత్ భారత్-2047 మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా, ఆధునిక గ్రామీణ అవసరాలకు తగినట్లుగా పాత పథకంలో మార్పులు చేసి ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయటానికి సిద్ధంగా ఉన్న కూలీలకు ఈ చట్టం సంవత్సరంలో 125 రోజులు ఉపాధికి హామీ ఇస్తుందన్నారు. దీని ద్వారా వారి ఆదాయాన్ని 25 శాతం పెంచుతుందన్నారు. ఉపాధికి హామీ ఇవ్వటం ద్వారా కరువు కారణంగా ఏర్పడే ప్రజల వలసలను నివారిస్తుందన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రధానంగా ప్రజలకు నీటి భద్రత, గ్రామీణ ప్రధాన మౌలిక వసతులు, జీవనోపాధి మౌలిక వసతులు, వాతావరణ పరిస్థితులను స్థిరీకరించే (వాతావరణ మార్పుల వల్ల కలిగే దుష్ప్రభావాలను నిరోధించటం) పనులు అనే నాలుగు అంశాలపై ఈ పథకం దృష్టి పెట్టిందన్నారు. ఈ పథకం చెరువులు, కుంటల వంటి నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నీటి వనరుల పునరుద్ధరణ ద్వారా వ్యవసాయానికి నీటి వసతితోపాటు భూగర్భ జల మట్టం పెంచేందుకు వీలు కలుగుతుందన్నారు. పక్కా రోడ్లు, గ్రామాల అనుసంధానం, అత్యవసరమైన సేవల కల్పన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమిస్తుందన్నారు. డిజిటల్ హాజరు, కూలీలకు నేరుగా వేతనాల చెల్లింపు, డాటా ఆధారిత ప్రణాళికలద్వారా జవాబుదారీతనాన్నిపెంచుతుందన్నారు. పంటలు వేసే, కోసే కాలాల్లో రైతులకు కూలీల కొరత రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల పాటు పనులును నిలిపివేసే అవకాశం ఈ పథకం కల్పిస్తుందన్నారు.అవినీతి నిరోధానికి, మోసాలను గుర్తించేందుకు కృత్రిమ మేధ ఆధారిత వ్యవస్థతో పథకంపై పర్యవేక్షణకు కేంద్ర, రాష్ట్రాల సంయుక్త స్టీరింగ్ కమిటీ ఉంటుందన్నారు. ఈ పథకంపై గ్రామ పంచాయతీ పర్యవేక్షణ అధికారాలను విస్తృతం చేయటంతో పాటు జీపీఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ ఉంటుందన్నారు. తద్వారాపథకంఅమలులోపారదర్శకతఉంటుందన్నారు. ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కారంపూడి సర్పంచ్ సరస్వతి బాలు నాయక్, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, ఎన్డీఏ కూటమి నేతలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పర్యవేక్షణలో రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించిన మాచర్ల తాసిల్దార్ బి. కిరణ్ కుమార్





**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 05.**
పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాచర్ల తాసిల్దార్ బి కిరణ్ కుమార్ సోమవారం నాడు (05.01.2026) జిల్లా కలెక్టర్ , పల్నాడు జిల్లా నరసరావుపేట కార్యాలయం నందు రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రెవిన్యూ సిబ్బంది తోపాటు మాచర్ల పట్టణ, పశువేముల, కొప్పునూరు, కొత్తపల్లి, రాయవరం గ్రామ రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు అందరూ సంబంధిత గ్రామాలకు సంబంధించి రెవెన్యూ రికార్డులతో హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో మాచర్ల కు సంబంధించి 10 అర్జీలు నమోదు అయ్యాయి. వాటిని సమగ్రంగా విచారించి వారం రోజులలో పరిష్కరించవలసింది గా జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. సదరు కార్యక్రమంలో అర్జీదారుని సమస్యను మాచర్ల తాసిల్దార్ వారు స్వయంగా క్షుణ్ణంగా పరిశీలించి రెవిన్యూ రికార్డును దాఖలా విచారణ జరిపి సమస్యను పరిష్కరించుటకు తదుపరి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారులు మరియు రెవిన్యూ డివిజన్ అధికారిగురజాలతదితరులుపర్యవేక్షించినట్లుతెలిపారు.

# లో-వోల్టేజ్ సమస్యకు చెక్..రైతులకు పగటిపూట 9 గంటల నాణ్యమైన విద్యుత్







**గన్నవరం నియోజవర్గం**
**జనసముద్రం ప్రతినిధి సురేష్ జనవరి5:**
గన్నవరం : రాష్ట్రవ్యాప్తంగా లో-వోల్టేజీ సమస్యను రూపుమాపి, రైతులకు పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. సోమవారం గన్నవరం విమానాశ్రయ పరిధిలో ఏపీ ట్రాన్స్‌కో నిర్మించిన 132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మంత్రి గొట్టిపాటి రవికుమార్, సి పి డి సి ఎల్ సి ఎం డి పుల్లారెడ్డి, ఏపీ ట్రాన్స్కో జే ఎం డి సూర్య సాయి ప్రవీణ్ కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ నవీన్ లు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేపదే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందని, కానీ తమ ప్రభుత్వం చరిత్రలో తొలిసారిగా 'ట్రూ అప్' చార్జీలకు బదులుగా 'ట్రూ డౌన్' ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గించిందని మంత్రి గుర్తుచేశారు.
భవిష్యత్తులో చార్జీలు పెంచే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇళ్లపై సోలార్ ఏర్పాటుకు రూ. 78 వేల వరకు రాయితీ ఇస్తున్నామని, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు అదనపు రాయితీతో సోలార్ విద్యుత్తును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విద్యుత్ పంపిణీ నష్టాలను 18 శాతం నుండి 11 శాతానికి తగ్గించామని, దీనిని మరింత తగ్గించేందుకు సంస్కరణలు చేపడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ కొత్తగా 75 వేల బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ..
విమానాశ్రయ అవసరాలతో పాటు గన్నవరం, విజయవాడ గ్రామీణ, కంకిపాడు మండలాల పరిధిలోని సుమారు 88 వేల సర్వీసులకు ఈ కొత్త సబ్ స్టేషన్ ద్వారా మేలు జరుగుతుందని తెలిపారు. దీనివలన కొన్ని లో వోల్టేజ్ సమస్యలు వస్తున్నాయన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయముతో పాటు గృహ అవసరాలకు దృష్టిలోఉంచుకొని అధిక స్థాయి వోల్టేజ్ సామర్థ్యంతో నేడు 132/3 కెవి గన్నవరం విమానాశ్రయం విద్యుత్ ఉపకేంద్రాన్ని 31 కోట్ల రూపాయల వ్యయంతో నెలకొల్పామన్నారు.గన్నవరం, విజయవాడ గ్రామీణ, కంకిపాడు మండలాల పరిధిలో గృహ సర్వీసులు 62 వేలు, వాణిజ్య సర్వీసులు 18, వేలు, పారిశ్రామిక సర్వీసులు 2 వేలు, వ్యవసాయ సర్వీసులు 6వేలు మొత్తం సుమారు 88 వేల సర్వీసులు లబ్ధి పొందుతున్నాయన్నారు. దీంతో గంగూరు విద్యుత్ ఉపకేంద్రంపై లోడ్ కూడా తగ్గుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రినిరంతరంనాణ్యమైనవిద్యుత్తుఅందించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఉద్దేశంతో ఉన్నారన్నారు. ఇందులో భాగంగానే ట్రాన్స్మేషన్ నష్టాలు రాకుండాలని రాకుండా ఉండేందుకు వాణిజ్య రంగాల్లో అవసరాలను గుర్తించి కొత్తగా విద్యుత్ ఉప కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ..
మల్లవల్లి పారిశ్రామిక వాడ, రామవరప్పాడు, బాపులపాడు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కొత్త సబ్ స్టేషన్లను మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో 10 వేల సోలార్ రూఫ్ టాప్ లు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపుతామని ఆయన హామీఇచ్చారు. తన నియోజకవర్గంలోని పురుషోత్తమ పట్నం 70 సంవత్సరాల కిందట స్వాతంత్రం రాకమునుపే విద్యుత్తు లైన్ ఉండేదని శాసనసభలో ప్రస్తావించామన్నారు. దాన్ని ఒకసారి మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరిశీలించాలని కోరుతున్నామన్నారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో విద్యుత్ సమస్యతో పరిశ్రమలు ఇబ్బందులు పడుతున్నాయని చెప్పిన వెంటనే ఇంధనశాఖ మంత్రివర్యులు స్పందించి 132/33 కెవి విద్యుత్ కేంద్రం మంజూరుకు ఆమోదం తెలిపినందుకు మంత్రికి, ప్రధాన కార్యదర్శికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే రామవరప్పాడు లో రెండు32 కెవి విద్యుత్ ఉప కేంద్రాలు, బాపులపాడు లో ఒక విద్యుత్ కేంద్రం అడిగిన వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తన నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, విద్యుత్ ఉప కేంద్రాలకు స్థలాల కేటాయింపులో భూ సమస్య ఉందన్నారు. కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి త్వరగా విద్యుత్ఉపకేంద్రాలనిర్మాణపనులుప్రారంభమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే విద్యుత్ శాఖ రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డైరెక్టర్లు ఏ కె వి భాస్కర్, జే వి రావు, వెంకట రమణమూర్తి, విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్ కే రెడ్డి, విద్యుత్ శాఖ సీఈ సుదీవన్, ఎస్.ఈ. భాగ్యరాజ్, ఈ ఈ జయకర రాయ్, గన్నవరం తహసిల్దారు శివయ్య, ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహా రావు, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, బీజేపీ నాయకులు కురుమద్దాలి ఫణికుమార్, జనసేన నాయకులు చిమటా రవివర్మ, టిడిపి నాయకులు గొడ్డళ్ల చిన్నరామారావు, చిరుమామిళ్ల సూర్యం, మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ రావు, మొవ్వ వెంకటేశ్వరరావు, గుజ్జర్లపూడి బాబురావు, వేములపల్లి శ్రీనివాసరావు, మేడేపల్లి రమ, అన్నే హరికృష్ణ, జాస్తి శ్రీధర్, లంకే రంగారావు, కొండేటి వెంకటేశ్వరరావు, తంగిరాల శ్రీనివాసరావు, మొవ్వ వేణుగోపాల్, చిన్నాల లక్ష్మీ నారాయణ, కర్రా ప్రసాద్ పాల్ , పలువురు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్వడంలో సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు .







**ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, 05.01.2026.**

మైలవరం మండలంలోని వెల్వడం గ్రామంలో పి-4 కార్యక్రమంలో భాగంగా రూ.1కోటి వ్యయంతో నిర్మించిన సిమెంట్ రహదారులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సోమవారం ప్రారంభించారు. ప్రవాసాంధ్రులు, విద్యాదాత, ప్రముఖ వైద్యులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి గారు స్వగ్రామంపై మమకారంతో ఇందుకు నిధులను వెచ్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ వెల్వడం గ్రామాభివృద్ధికి హనిమిరెడ్డి చేస్తున్న కృషి ఆదర్శనీయమన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది ప్రవాసాంధ్రులు వారి స్వగ్రామాల్లో పి-4 కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపట్టాలని, పేదరిక నిర్మూలనకు సంకల్పించాలని కోరారు. అనంతరం వెల్వడంలోని డాక్టర్ హనిమిరెడ్డి గారి నివాసంలో గ్రామస్తులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తల మండలి సభ్యులు, లయన్ ఎస్.వి నివృతరావు , లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి , మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) గారు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రదర్ జోసఫ్ తంబి వర్ధంతి వేడుకలునవదిన ప్రార్ధనలు రెండవ రోజు







**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్ :**

కృష్ణాజిల్లా గన్నవరం ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి బ్రదర్ జోసఫ్ తంబి 81 వ వర్ధంతి సందర్భంగా నవదిన ప్రార్ధనలో రెండవ రోజు రెవ .పాదర్ ప్రదీప్ గోపు విచారణ గురువులు ( రెడ్డిపాలెం, వరంగల్ మేత్రాసనం) దివ్య బలిపూజ సమర్పించారు. సందేశం లో నిరీక్షణ క్రైస్తవ జీవిత సత్యము గూర్చి బోధించారు. క్రైస్తవ జీవితం అనేది నిరంతరాయంగా వేచి ఉండే నిరీక్షణ జీవితం. నిరీక్షణ వల్లనే మనం మంచి బాటలో నడవ గలుగుతామని ఈ లోకములో మనం జీవించే మంచి జీవితమును బట్టి మనకు పరలోక బహుమానం వుంటుంది అలాంటి మంచి జీవితమును తంబి జీవించారు.

తంబి ఎప్పుడూ కూడా ఇతరుల రక్షణకు ప్రయాసపడ్డాడు. ఎక్కడికి వెళ్లినను జపాలు నేర్పించాడు. ఇతరుల కోసం ప్రార్ధనలు చేసారు. అవసరమైనప్పుడు అద్భుతాలు చేసి ఇతరులకు సహాయం చేశాడు. తంబి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. పోపుగారు, మేత్రాణులు, గురువులు, కన్యా స్త్రీలపై కరుణ కురిపించాలి అని ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. నవదిన ప్రార్ధనలు రెండవ రోజు కొనియాడిన తంబినగర్ వాసుల కోసం ప్రార్థించారు. పూజ అనంతరం దివ్యబలిపూజ సమర్పించిన ఫాదర్ ప్రదీప్ గోపు నితంబి పుణ్యక్షేత్రం రెక్టర్ జోసఫ్ పాలడుగు,విచారణగురువులుఅభిలాష్‌గోపుమరియు సహాయక గురువులు కలిసి సన్మానించారు.


# విద్యుత్ ఛార్జీల పేరుతో గత వైసిపి ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి05 :**

చింతలపూడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం,,, ప్రజలందరికీ విద్యుత్ ఛార్జీల భారాలను తగ్గించే నిర్ణయాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోందన్నారు.దానిలో భాగంగా గతంలో డిస్కంలకు చెల్లించాల్సిన ట్రూఅప్ ఛార్జీల భారాలను ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకుందన్నారు. 2014-19 మధ్యకాలంలో విద్యుత్‌రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దారన్నారు.

అనంతరం అధికారంలోకి వచ్చిన అప్పటి వైసిపి ప్రభుత్వం 2019 -24 మధ్యకాలంలో అధిక



రేట్లతో విద్యుత్‌ను కొనుగోలు చేసి, నియంత్రణ లేకుండా విద్యుత్‌ను వినియోగించి సర్వం నాశనం చేసిందన్నారు.దాదాపుగా 9సార్లు విద్యుత్ బిల్లులను పెంచిన వైసిపి ప్రభుత్వం,,, అడ్డూఅదుపు లేకుండా ప్రజల్ని పీడించిందన్నారు. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం,,, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తున్నామన్నారు. ఇదేక్రమంలో డిస్కంలకు చెల్లించాల్సిన సుమారు 4,498 కోట్ల రూపాయల ట్రూఅప్ ఛార్జీల మొత్తాన్ని ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వమే భరించాలా నిర్ణయం తీసుకున్నారాని అన్నారు. ఈ నిర్ణయంతో ప్రజలకు భారీ ఉపశమనం లభించిందన్నారు. అలాగే యూనిట్ ఛార్జీల తగ్గింపునకు కూడా నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఒకపక్క విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని, ఛార్జీల భారాలను తగ్గించే దిశగా కూటమి ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని అన్నారు.కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచదని, తగ్గిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమశీలో టీడీపీ టౌన్ అధ్యక్షులు తాటి అప్పారావు, జనసేన మండల అధ్యక్షులు చిదరాల మధుబాబు,టీడీపీ మండలం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ పి ల్ క్రికెట్ లీగ్ నూతన జెర్సీలను ప్రారంభించిన మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి & మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ జనవరి 5:**

సోమవారం రోజు సాయంత్రం పట్టణంలోని ఎస్ కె కళ్యాణ మండపంలో జరిగిన పట్టణ టిడిపి అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి ఆధ్వర్యంలో నిర్వహించే రాయచోటి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ జెర్సీలను ప్రారంభించి,

టీం యజమానులకు అందజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మౌర్యా రెడ్డి మరియు మంత్రి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి . ఈ టోర్నమెంట్ నందు పాల్గొనే క్రీడాకారులకు జట్ల యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు..



ఈకార్యక్రమంలోపట్టణటిడిపి అధ్యక్షులు ఖాదరవల్లి, ఎల్ ఆర్ పల్లి మండల అధ్యక్షుడు మదన్మోహన్, ప్రభాకర్ మైనార్టీ నాయకులు మొయినుద్దీన్,నాసర్




మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు టీం యజమానులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# చెత్త రహిత గ్రామ సీమలే లక్ష్యం-ఎంపీడీవో సుజాతమ్మ



**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, జనవరి 5:**

చెత్త రహిత గ్రామ సీమలే లక్ష్యంగా స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ సభలు అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుజాతమ్మ తెలిపారు సోమవారం ఒంటిమిట్ట పంచాయతీ సచివాలయంలో స్వచ్ఛ సంక్రాంతి-స్వచ్ఛ గ్రామసభ అనే కార్యక్రమం నిర్వహించారు .

ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చెత్తరహిత గ్రామపంచాయతీలు అనే అంశంపై ప్రధాన అజెండాగా స్వచ్ఛ సంక్రాంతి అనే కార్యక్రమంరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తోందన్నారు పది రోజులపాటు గ్రామ సీమ లను పూర్తి చెత్త రహితం గా చేయనున్నట్లు చెప్పారు ప్రజా ప్రతినిధులు గ్రామస్తుల సహకారంతో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం చేయాలని ప్రజలు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చలపతి ఒంటిమిట్ట పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి పరిమళ ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ అధ్యాపకునికి పి.హెచ్.డి. ప్రదానం.




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (మైలవరం )జనవరి 5:**

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగంలో అధ్యాపకులు నరేంద్ర బాబు పాముల , మిజోరం విశ్వవిద్యాలయంలో " డెవలప్మెంట్ ఆఫ్ ఎఫిషియెంట్ ప్రొటొకాల్స్ ఇన్ ఫెడరేటెడ్ లెర్నింగ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ సెక్యూర్ కమ్యూనికేషన్" అనే అంశంపై చేసిన పరిశోధనకు పి.హెచ్.డి ని ప్రధానం చేసారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ .అజోయ్ కుమార్ ఖాన్, మిజోరాం యూనివర్సిటీ మరియు జాయింట్ సూపర్వైజర్ డా. అర్నిదం సర్కార్ , ఆర్ .కే యం.విద్యామందిర, పశ్చిమ బెంగాల్ గార్ల పర్యవేక్షణలో జరిగింది. ఈ పరిశోధనలో ఫెడరేటెడ్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్‌లో సురక్షిత మరియు సమర్థవంతమైన కమ్యూనికేషన్ కోసం నూతన ప్రోటోకాల్‌ల అభివృద్ధి జరిగింది. ఈ పరిశోధన డేటా ప్రైవసీని బలోపేతం చేస్తూ, పంపిణీ వ్యవస్థల్లో భద్రతా సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డా కె.అప్పారావు , ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ పి భగత్ గాల్ అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు డా.నరేంద్ర బాబు పాముల లాకు అభినందనలు తెలిపారు.

# వెల్వడంలో సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జన సముద్రం న్యూస్ ప్రతినిధి: (మైలవరం) జనవరి 5.**

మైలవరం మండలంలోని వెల్వడం గ్రామంలో పి-4 కార్యక్రమంలో భాగంగా రూ.1కోటి వ్యయంతో నిర్మించిన సిమెంట్ రహదారులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ప్రవాసాంధ్రులు, విద్యాదాత, ప్రముఖ వైద్యులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి స్వగ్రామంపై మమకారంతో ఇందుకు నిధులను వెచ్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వెల్వడం గ్రామాభివృద్ధికి హనిమిరెడ్డి చేస్తున్న కృషి ఆదర్శనీయమన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది ప్రవాసాంధ్రులు వారి స్వగ్రామాల్లో పి-4 కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపట్టాలని, పేదరిక నిర్మూలనకు సంకల్పించాలని కోరారు. అనంతరం వెల్వడంలోని డాక్టర్ హనిమిరెడ్డి నివాసంలో గ్రామస్తులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తల మండలి సభ్యులు, లయన్ ఎస్.వి నివృతరావు లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో బిల్డింగ్ పైనుంచి కిందపడి ఓ వ్యక్తి మృతి

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 05:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రామా టాకీస్ లైన్ ఆంధ్ర బ్యాంకు వద్ద ఎదురుగా ఉన్న బిల్డింగ్ మీద నుంచి ఓ వ్యక్తి కింద పడి మృతి చెందాడు. మాచర్ల 13 వార్డు చెందిన అడిగోప్పల శ్రీనివాసరావు వయసు 55. తాపీ పని కూలి బిల్డింగ్ పైన పని చేస్తుండగా నాలుగో ఫ్లోర్ లో నుంచి అమాంతంగా కళ్ళు తిరిగి కిందపడ్డాడు. వెంటనే అక్కడ ఉన్న జనం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం నరసరావుపేట ఆసుపత్రికి వెళ్తుండగా మరణించాడు. పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మాచర్ల టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత




**పుల్లల చెరువు,జనవరి 6 జన సముద్రం న్యూస్:**

గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపిడివో మరియదాసు అన్నారు.మండలంలోని గంగవరం గ్రామంలో సచ్చ సంక్రాంతి,స్వచ్ఛ గ్రామం, జల సురక్ష,ఉపాధిహామీ చట్టం ప్రత్యేక గ్రామసభను సోమవారం నిర్వహించారు.

ఈ గ్రామసభ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మరియదాసు మాట్లాడుతూ,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు.ప్రతి కుటుంబం కనీసం ఒకాక మొక్కనైనా నాటాలని,తాగునీటిని వృధా చేయకుండా ఉండాలన్నారు. వికసిత్ భారత్ గ్యారెంటి రోజ్‌గార్ అజీవికా మిషన్ లో భాగంగా ఉపాధిహామీ పథకంలో పని రోజులను 100 నుండి 125 రోజులకు పెంచడం జరిగిందని,తద్వారా ప్రతి కుటుంబానికి ఉద్యోగ అవకాశాలు,స్వయం ఉపాధి స్థిర ఆదాయం కల్పించి 2047 నాటికి భారత్ ను వికసిత భారత్ గాతీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యామన్నారు. ఇందులో భాగంగా యువతకు నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షణ,ప్రైవేట్,ప్రభుత్వ రంగాలలో ఉద్యోగావకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు.గ్రామాలను ఆరోగ్యవంతమైన,పచ్చని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాడమేఈ గ్రామసభ ఉద్దేశ్యామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో మోషే,డిప్యూటీ ఎంపిడివో చక్రవర్తి,పిడివో కె.వెంకటేశ్వర్లు,సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మద్దిరేవులలో స్వచ్ఛ సంక్రాతి గ్రామసభ



మండల పరిధిలోని మద్దిరేవుల గ్రామంలోనీ ఈడిగపల్లి సచివాలయం లో వికసిత భారత్ జి రామ్ జి & స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం లో భాగంగా గ్రామ సభ సోమవారం నిర్వహించడం జరిగినది. సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ వికసిత భారత్ జి రామ్ జి & స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం గురించి ప్రజలకు వివరించడం జరిగినది. డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్ మాట్లాడుతూ . ప్రజలు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యం పనులు చేపట్టాలని దీని ద్వారా గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. . ఉపాధిపనులు కొత్తగా 125 రోజులు పని దినాల గురించి వివరించడం జరిగినది గ్రామ సెక్రటరీలు రజనీష్ రెడ్డి, వేణుగోపాల్ గ్రామ నాయకులు ఆంజనేయులు,రవిరాజు ఉపాధి, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## లక్కిరెడ్డిపల్లె స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ పాల్గొన్న రెడ్డయ్య యాదవ్, షఫీ నాయక్

**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5:** మండలశీలోని సచివాలయం లో వికసిత భారత్ జి రామ్ జి & స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం లో భాగంగా గ్రామ సభ సోమవారం నిర్వహించడం జరిగినది. రాష్ట్ర అడవి అభివృద్ధి చైర్మన్ రెడ్డయ్య యాదవ్, లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ వికసిత భారత్ జి రామ్ జి & స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం గురించి ప్రజలకు వివరించడం జరిగినది. ఇరువురు ప్రజలు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యం పనులు చేపట్టాలని దీని ద్వారా గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. . ఉపాధిపనులు కొత్తగా 125 రోజులు పని దినాల గురించి వివరించడం జరిగినది.








ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు ఆరిఫ్, బిజెపి నాయకుడువెంకటరామరాజు,మహమ్మద్, రాజారెడ్డి, జనార్దన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చింతకుంటపల్లి బాబు, రమణ, జెకె టైలర్, ఉపాధి, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మద్దిరేవులలో స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ



**లక్కిరెడ్డిపల్లి,జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5:** మండల పరిధిలోని మద్దిరేవుల గ్రామంలోనీ ఈడిగపల్లి సచివాలయం లో వికసిత భారత్ జి రామ్ జి & స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం లో భాగంగా గ్రామ సభ సోమవారం నిర్వహించడం జరిగినది. సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ వికసిత భారత్ జి రామ్ జి & స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం గురించి ప్రజలకు వివరించడం జరిగినది. డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్ మాట్లాడుతూ .

ప్రజలు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యం పనులు చేపట్టాలని దీని ద్వారా గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. . ఉపాధిపనులు కొత్తగా 125 రోజులు పని దినాల గురించి వివరించడం జరిగినది గ్రామ సెక్రటరీలు రజనీష్ రెడ్డి, వేణుగోపాల్ గ్రామ నాయకులు ఆంజనేయులు,రవిరాజు ఉపాధి, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు





## బిల్డింగ్ పైనుంచి కిందపడి ఓ వ్యక్తి మృతి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 5 :** పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రామాటాకీస్ లైన్ లోని ఆంధ్ర బ్యాంకు ఎదురుగా ఉన్న బిల్డింగ్ మీద నుంచి ఓ వ్యక్తి కింద పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. మాచర్ల పట్టణంలోని 13వ వార్డుకి చెందిన అడిగొప్పల శ్రీనివాసరావు (55) తాపీ పని కూలీగా బిల్డింగ్ పైన నాలుగో ఫ్లోర్ లో పని చేస్తుండగా అక్కడ నుంచి అమాంతంగా కళ్ళు తిరిగి కిందపడ్డాడు. వెంటనే అక్కడ ఉన్న చూసినవారు మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో నరసరావుపేట ఆసుపత్రికి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యంలోనే మరణించాడు. పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మాచర్ల పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తరణం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన:ఎస్ .ఐ .జి శోభ




**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ జనవరి 05 :** మండలంలోని పోలీస్ స్టేషన్ నందున తరణం తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఎస్ ఐ జి శోభ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ జి శోభ మాట్లాడుతూ నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల కోసం పోరాడుతున్న తరణం తెలుగు దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ప్రజా సమస్యలు తీర్చడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

అనంతరం తరణం తెలుగు దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి అన్నమయ్య జిల్లా నియోజకవర్గ పాఠకులకు ,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కావలి ఆంజనేయులు , వెంకటేష్ గురు స్వామి, వేణు, సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుర్మేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

**చింతపల్లి, జనవరి 05 (జనసముద్రంన్యూస్):** చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామ నూతన పాలకవర్గాన్ని సోమవారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుర్మేడు గ్రామ నూతన సర్పంచ్ కంబాలపల్లి చెన్నమ్మ లాలయ్య, ఉపసర్పంచ్ అనంతల పవన్, మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతశ్రీశైలం గౌడ్ గ్రామ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. అనంత రెడ్డి నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు పూలమాలవేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.

ఈసందర్భంగా జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి







విద్యారంగం అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కుర్మేడు నూతనంగా ఎన్నికైన వార్డ్మెంబర్లు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోట్ల శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలియజేసిన మాచర్ల నియోజకవర్గ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్లు




**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 5 :** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఏఎన్ఎన్ న్యూస్ రిపోర్టర్ గా నియమితులైన సందర్భంగా నియోజకవర్గం లోని ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీరం సుబ్బారెడ్డి హిందూ సమ్మేళనం



**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ జనవరి 05:** భారతదేశం అనాది కాలం నుంచి ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా నిలిచింది. హిందూ ధర్మం మనకు సహనం, సత్యం, అహింస, ఐక్యత వంటి విలువలను నేర్పింది. ఈ పవిత్ర విలువలను కాపాడుతూ, భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించబడిన హిందూ సమ్మేళనం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సమ్మేళనంలో బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, హిందూ సమాజం ఐక్యంగా ఉండాలని, మన సంస్కృతి పట్ల గర్వం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. యువత తమ మూలాలను మరవకుండా, ధర్మ మార్గంలో నడవాలని ఆయన సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగావ్యవహరించాలన్నారు. కార్యక్రమానికిముఖ్యఅతిథిగా బ్రహ్మ పదం అధ్యక్షులు కమలాకర్ శర్మ , ఆర్ఎస్ఎస్ ప్రముఖ శ్రీ మహేష్ లెవాకు రఘునాథ రెడ్డి పాల్గొన్నారు



## పేద మహిళలకు అండగా ఇందిరమ్మ చీరలు

**చింతపల్లి జనవరి 05 (జనసముద్రంన్యూస్):** చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో సోమవారం సర్పంచ్ కంబాలపల్లి చేన్నమ్మ లాలయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, గ్రామాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ వంటి కార్యక్రమాలు పేద కుటుంబాలకు భరోసానిచ్చేలా ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనంతుల పవన్తో పాటు గ్రామ వార్డు సభ్యులు పవన్ , కుర్మేటి వెంకటేష్ ,కుర్మేటి తరుణ్ ,సుధాకర్, జక్కుల జయలక్ష్మి, కుర్మేటి చైతన్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పోటీలలో సత్తాచాటి జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు సురేఖ ఎంపిక



**గన్నవరం,జనవరి05( జనసముద్రం ప్రతినిధి సురేష్ ):** గన్నవరం మండలం చిన్న అవుటుపల్లి గ్రామానికి చెందిన గోగులమూడి సురేఖ జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి విజయ్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 25, 26 తేదీలలో నెల్లూరు జిల్లాలోని కావలి పట్టణంలో గల డీబిఎస్ కళాశాలలో నిర్వహించిన 8వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో కృష్ణా జిల్లా జట్టు తరుపున ప్రాతినిత్యం వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికై అందరికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సురేఖ మహారాష్ట్రలో జనవరి 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరగబోయే 44వ సీనియర్ జాతీయ షూటింగ్ బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా సురేఖ ని కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ సంఘం అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, సంఘ సభ్యులు, జిల్లాలోని క్రీడా ప్రముఖులు విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు తోటకూర శివ రామ కృష్ణా ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు.




## యోగా వల్ల ఏకాగ్రత సాధ్యం -స్టూడెంట్ కౌన్సిలర్ వడ్డేపల్లి రాజమౌళి.



**జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 5: (కోహెడ ప్రసాదరావు) :** యోగా వల్ల ఏకాగ్రత సాధ్యమవుతుందని అది విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని స్టూడెంట్ కౌన్సిలర్ వడ్డేపల్లి రాజమౌళి అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం విద్యార్థులకు యోగ పై తర్ఫీదనిచ్చారు. ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆరోగ్యం మెరుగుపడుట కోసం మెడిటేషన్, యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

పరీక్షలు దగ్గరగా ఉండటంతో విద్యార్థుల్లో ఉన్నటువంటి ఆందోళన తగ్గించడానికి పరీక్షల భయం పోగొట్టడానికి యోగ , మెడిటేషన్ సరైన పరిష్కార మార్గం అని స్టూడెంట్ కౌన్సిలర్ శ్రీ వడ్డేపల్లి రాజమౌళి అన్నారు. యోగావల్లఆరోగ్యాన్నిక్రమపద్ధతిలోపదులపరచుకోవటమే కాకుండా వ్యక్తిలో మానసిక చైతన్యం వికసిస్తుందని అన్నారు. విద్యార్థి దశ నుండే యోగ అభ్యసించిన వృద్ధాప్యంలో సహితం అది ఉపయుక్తంగా మారుతుందని ఆయన అన్నారు.

ఈ మేరకు విద్యార్థులకు యోగా చేయించి వాటిలో తర్ఫీదనిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ కోతి యాదగిరి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram